కర్నూలు | నంద్యాల

వార్త

19 సెప్టెంబర్ 2025 శుక్రవారం పేజీలు 4

## భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయండి : జిల్లా కలెక్టర్

**నంద్యాల, సెప్టెంబరు 18, ప్రభాతవార్త ప్రతినిధి :**
నంద్యాల జిల్లాలో వివిధ పరిశ్రమలు,విద్యాసంస్థలు, సంక్షేమవసతి గృహాల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలనిజిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ చాంబరులో జరిగిన సమీక్షా సమావేశంలో జాయింటుకలెక్టర్ సి.విష్ణుచరణ్, ఆర్డిఓలు, సంబంధిత మండల తహశీల్దార్లు,తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, సామాజికమౌలిక సదుపాయాల విస్తరణలో భూసేకరణ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండ క్షేత్రస్థాయిలో రైతులు, అసైన్‌దారులతో సమన్వయం చేసుకుని స్పష్టమైన నివేదికలు పంపాలని జాయింటుకలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆమె ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లాలో కుసుంప్రాజెక్టు కోసం మిడుతూరులో 162 ఎకరాలు, కంప్రెస్డ బయోగ్యాస్ ప్రాజెక్టుల కోసం రుద్రవరం, చాగలమర్రి, ఆళ్లగడ్డ ప్రాంతాల్లో కలిపి 315 ఎకరాలు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇంటిగ్రేటేడ్ రెన్యూవబుల్ ఎనర్జీప్రాజెక్టు కోసం డోన్, బేతంచెర్లలో 2,860 ఎకరాలు,ఎంఎస్ఎంఈ ప్రాజెక్టు కోసం సుగాలిమెట్టలో 49 ఎకరాలను కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలో భూసేకరణకు సంబంధించిన అంశాలను త్వరితగతిన పరిష్కరించి పెట్టుబడులు, పరిశ్రమలుసజావుగా సాగేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టరు అధికారులకు సూచించారు. పరిశ్రమలతో పాటు విద్యా సంక్షేమ రంగాలు ముందుకు సాగాలంటే సమయపాలనతో సమన్వయంతో అధికారులు పనిచేయాలని ఆమె కోరారు. ఈ



సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, నంద్యాల,డోన్, ఆత్మకరు, ఆర్డిఓలు, విశ్వనాథ్, నరసింహులు, నాగజ్యోతి, సంబంధిత మండల తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లిగడ్డల రైతులకు.. భోజన సౌకర్యం

**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :**
కర్నూలు మార్కెట్ యార్డు నందు మార్క్ ఫెడ్ వారు కొనుగోలు చేసిన ఉల్లి నిల్వల వేలం పాట నిర్వహణను డా., బి. నవ్య, జిల్లా జాయింట్ పరిశీలించారు. మార్కెఫెడ్ వారు కొనుగోలు చేసిన ఉల్లిగడ్డలకు బహిరంగ వేలము నందు హోల్సేల్ మరియు రీటైల్ వ్యాపారస్థులు పాల్గొని 4905.45 క్వింటాళ్ళ ఉల్లిగడ్డలను కొనుగోలు చేయడమైనది. మరియు 1818.00 క్వింటాళ్ళ ఉల్లిగడ్డలకు ఎవ్వరూ వేలం పాడలేదనీ. బహిరంగ వేలము నందు క్వింటాం రూ.50/ నుండి రూ.400/ వరకు ధర పలికినది. రైతు సోదరులకు మరియు కమీషన్ ఏజెంట్లకు తెలియజేయడమేమనగా, మార్క్ ఫెడ్ వారు మరియు కొనుగోలుదారులు కొనుగోలు చేసిన ఉల్లిగడ్డల నిల్వలు ఎక్కువగా ఉన్నందున తేది: 19.09.2025 (శుక్రవారం) మార్కెట్ నందు ఉల్లిగడ్డల క్రయ విక్రయాలు జరుగవని తెలియజేశారు.రైతు సోదరులకు మరియు కమీషన్ ఏజెంట్లకు తెలియజేయునది ఏమనగా, ప్రభుత్వం ప్రకటించిన రూ. 1,200/ క్వింటాలు ధర కర్నూలు మరియు నంద్యాల జిల్లాలో పండించిన రైతులు మార్కెట్కు వచ్చు సమయములో ఈపంట నమోదు ఒరిజనల్ సర్టిఫికేట్ ఉంటేనే మార్కెట్కు అనుమతించబడును.వ్యవసాయ మార్కెట్ కమిటీ, నందు ఉల్లిగడ్డల రైతులకు మధ్యాహ్నం మరియు రాత్రి భోజన సౌకర్యం కల్పించామని తెలిపారు.రైతుసోదరులు ఉల్లిగడ్డలను నిర్ణీత సమయము వరకు ఉంచి వాటిని కోసిన తరువాత ఆరబెట్టుకొని మురుగు ఉల్లిగడ్డలు ఏమియు లేకుండా గ్రేడింగ్ చేసుకొని రావలెననీ, మార్కెటుకు వచ్చు సమయంలో ఈపంట నమోదు ఒరిజనల్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పొలం పాసుపుస్తకము మరియు బ్యాంకు అకౌంట్ పుస్తకము జిరాక్సు కాపీలు వెంట తీసుకొనిరావలసినదిగా మార్కెట్ కమిటీ ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్ జయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.



# సైబర్ నేరగాళ్లతో.. జర భద్రం..!

- సైబర్ నేరగాళ్ళతో పొంచి ఉన్న ప్రమాదం
- ఆర్థిక నేరగాళ్ళు మార్చిన రూట్ మ్యాప్



**సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తర్వాత ఆర్థిక.. నేరాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందినివారించాల్సిన పోలీస్ యంత్రాంగం సాంకేతిక రంగంలో పురోగతి పెంచుకోవాల్సి ఉంది. సాంకేతిక రంగంలో సైబర్ నేరగాళ్ళు మాస్టర్ల లా పరిణతి చెందారు క్రైమ్ రేట్ 4 మేర, సైబర్ క్రైమ్ 16 పెరిగిందని ప్రభుత్వమే చెబుతుంది. ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే సైబర్ నేరగాళ్ళు నెలకు 30కోట్ల రూపాయల ప్రజలు సొమ్మును కొల్లగొడుతున్నారు. దేశం మొత్తం మీద నెలకు వేల కోట్ల రూపాయలు సైబర్ నేరగాళ్ల పాలవుతున్నాయి. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో అవగాహనే ముఖ్యం సైబర్ నేరాలపై ప్రజల్లో పూర్తి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉంది ప్రజా సేవ ముసుగులో ప్రజాపతినిధులు ప్రతి చిన్న పెద్ద విషయాలలో వేల రూపాయలు ప్రచార నిమిత్తం లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. వారికి ప్రజా సేవ పై మక్కువ ఉంటే ప్రచారానికి చేసే ఖర్చు సైబర్ నేరాల అవగాహన కల్పించేందుకు ఖర్చు చేయాలి. సమాజంలో సైబర్ నేరాల పట్ల ఒక్క పోలీసు శాఖ నే కాకుండా అన్ని శాఖ ల అధికారులు అవగాహన తేవాల్సి ఉన్నది.**

**కర్నూలు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :**
ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైబర్ నేరాల నియంత్రిం చాలని రాష్ట్ర స్థాయి అధికారుల సమావేశంలో తెలిపారు. కర్నూలు సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: సైబర్ నేరాలతో ప్రజలు సతమతమవుతున్నారు. ప్రధాన ఆర్థిక వనరులె లక్ష్యంగా సాగుతున్న నేరాలతో జనం ఉక్కిరి బిక్కిరవుతున్నారు. గతంలో దోపిడీ దొంగలు ప్రత్యక్షంగ నేరాల్లో పాల్గొనేవారు. పిక్ పాకెటింగ్ , ఇళ్ళపై బడి, రకరకాల రూపాల్లో దొంగతనం చేసి వారు. ప్రస్తుతం కూడ జేబు దొంగలు, చైన్ స్నాచరు, ఇళ్ళకు కన్నం. వేసి, చెడ్డి గ్యాంగులు దోపిడికి పాల్పడుతున్నారు. అయితే సైబర్ నేరగాళ్ళు సాంకేతికతను వినియోగించుకుని కంటికి కనపడకుండా ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ క్రైంకు దిగుతున్నారు. ప్రపంచంలో ఏ మూలనుండైనా నేరాలకు పాల్పడవచ్చు. రాష్ట్రాలు, దేశాలు, అంతర్జాతీయ స్థాయిల్లో నేరాలు జరిగుతున్నాయి. ఈ నేరస్థులకు కావాల్సింది ;కంప్యూటర్లు , టాబ్స్ , ఇంటర్నేట్, సెల్ ఫోన్లు ఉంటే చాలు, వారి స్థావరాలు (డెన్స్ ) ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చు. ఎక్కడి నుండైనా ఆపరేట్ చేస్తూ ఆర్థిక నేరాలకు పాల్పడ వచ్చు. ఇందు కోసం షోషల్ మీడియా నెట్ వర్కులు, వీడియో కాన్ఫరెన్స్ లు, డేటింగు పేజిలు, ఆన్ లైన్ చాట్ లు, రూమ్ వెబ్సైట్లను వినియోగిస్తారు. ఆర్థిక మోసాలు, సైబర్ టెర్రరిజం, సైబర్ సెక్స్ అక్రమరవాణా కార్యకలాపాలు సైబర్ నేరగాళ్ళు నిర్వహిస్తున్నారు. సాంకేతికంగ తెలివి మీరిన వారు, అక్రమ సంపాధనకు అలవాటు పడిన వారు ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా వేలాది కోట్లు రూపాయలు సైబర్ నేరగాళ్ళు కొల్లగొడుతున్నారు. ఈ నేరాలను రూపుమాపే పరిస్థితులు కానరావటం లేదు. పోలీసు వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాల విభాగాలను ఏర్పాటు చేసినప్పటికి నేరగాళ్ళను పట్టుకుని శిక్షించే పరిస్థితులు లేవు. తెలుగు రాష్ట్రాలు ఆంధ్ర ప్రదేశ్. తెలంగాణాల్లో సైబర్ నేరాలు నానాటికి పెరిగిపోతున్నాయి. ఇటీవల హైదరాబాద్ సైబర్ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తిని మొదటిసారిగ టాడా చట్టం కింద కేసు న మోదు చేసి అరెస్ట్ చేయటం గమనార్హం .

కర్నూలు జిల్లాలోను చాలా మంది సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారు . గుర్తు తెలియని వ్యక్తలు కాల్ చేస్తూ రుణాలు, ఉద్యోగాలు ఇస్తామంటూ చెప్పి మోసం చేస్తున్నారు. లోన్ ఆప్ లు కూడా ఇలా చేస్తున్నాయి. ఏదో సాకు తో కాల్ చేసి ఉద్యోగాలు, రుణాలు ఇప్పిస్తామంటు నమ్మబలుకుతున్నారు . మొదట రుణాలు ప్రాసెస్ చేసిందుకని, ఉద్యోగాలు ఇప్పించే నిమిత్తం లక్షలకు లక్షలు అడ్వాన్సులు అకౌంట్లలో వేయించుకుని తెరమరుగవుతు న్నారు. అదివరకటి కాంట్రాక్టులను డిస్ కనెక్ట్ చేస్తూ మోసం చేస్తున్నారు. ఫలానా బ్యాంకు నుండి కాల్ చేస్తున్నాం మీకు ఓ.టి.పి వచ్చిందని, బ్యాంకు అకౌంట్ వివరాలు చెప్పమని వివరాలు తీసుకుని వారి..

• వివరాలు 2లో

## రాత్రి తొమ్మిది గంటలైన బస్టాండులో.. విద్యార్థులు పడిగాపులు

- ప్రైవేట్ పాఠశాలల ట్యూషన్ నిర్వాహకం
- తల్లిదండ్రులలో ఆంధోళన

**నందికొట్కూరు,సెప్టెంబరు 18,ప్రభాతవార్త:**
రాత్రి తొమ్మిది గంటలైన పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు బస్టాండులో తమ గ్రామాలకు వెళ్ళేందుకు పడిగాపులు గాస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ట్యూషన్ పేరుతో రాత్రి వరకు పాఠశాలలో పెట్టుకొని వదలడంతో.. విద్యార్థులు చివరి బస్సు కోసం 9 గంటల నుండి 9.30 వరకు ఎదురు చూస్తు బస్టాండులో విద్యార్థిని విద్యార్థులు ఉండిపోతున్నారు. ఉదయం వెళ్ళిన తమ పిల్లలు రాత్రి 10 గంటల సమ యంలో ఆలస్యంగా ఇళ్ళకు చేరుకుంటున్నారని.. దీంతో వారు మానసికగా కృంగిపోతున్నారని తల్లిదండ్రులు ఆంధోళన చెందుతున్నారు. నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా, మిడుతూరు మండలాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పట్టణంలోని పాఠశాలలకు వస్తున్నారు. అసలే అంతంత మాత్రానే డిపోలో ఉన్న బస్సులు గ్రామాలకు సకాలంలో వెళ్ళడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాత్రి 9 గంటలు అయిన విద్యార్థినీలు బస్టాండులో ఉండడంతో ఆకతాయిలు ఆగడాలు పెరిగి పోతున్నాయి. బస్టాండులో ఏమైన జరిగిందంటే సిసి కెమరాలు కూడా సరిగాలేవు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. కావున ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులను సకాలంలో ఇళ్ళకు వెళ్ళేలా తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.



## శ(క్తి)స్త్ర చికిత్సల.. దందా..!?

- కాసుల కోసం.. కోతలు
- ప్రైవేట్ నర్సింగ్ హోంకు అధికారుల వత్తాసా..?
- అవసరం లేకున్నా అడ్డగోలు టెస్టులు,ఆపరేషన్లు
- పేదలను దోచుకుంటున్న ప్రైవేట్ వైద్యులు
- బాధ్యత మరచి మామూలుగా తీసుకుంటున్న అధికారులు
- నిజాలను బయట పెట్టేదెవరు.?



**ప్రస్తుతం వైద్యం కూడా మాఫియా రూపాన్ని సంతరించుకుంది. మెడికల్ మాఫియాగా మారింది..!సృష్టికి ప్రతి సృష్టి చేసే వారుగా..మనిషి రూపంలో ఉండే దేవుడిగా బావించే వైద్యుల్లో చాలా మంది కాసుల కోసం కక్కుర్తి పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్ఎంపి, పిఎంపిలకు కమీషన్ల ఎరవేసి , శ(క్తి)స్త్ర చికిత్సల దందా సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అభం, శుభం తెలియని రోగులను నిండా ముంచుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

**ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**
ప్రస్తుతం మార్కెట్లో సంప్రదాయ ఆయుర్వేద, హోమియోపతి వైద్యానికంటే అల్లోపతీకే ఎక్కువ డిమాండ్ ఉంది. దీనికి అను గుణంగానే అల్లోపతి వైద్య సేవల్లో దోపిడి వేళ్లూనుకు పోయింది. అల్లోపతిలో వైద్య వృత్తి చేపట్ట డానికి కనీస విద్యార్హత ఎంబీబీఎస్. ఎలాంటి డిమికీలు కొట్టకుండా దానిని పూర్తి చేయడానికి ఐదేళ్ల పడుతుంది. ఏదైనా సబ్జెక్టులో (పీడియాట్రిక్, గైనకాలజీ తది తరాలు) స్పెషలైజేషన్ చేయాలంటే మరో రెండేళ్లు పీజి కోర్సు చేయాల్సి ఉంటుంది. కొందరు ఎంబీబీఎస్ పాస్ కాగానే, మరికొందరు పీజి పూర్తి చేశాక వైద్య వృత్తిలోకి వస్తున్నారు. వీరిలో అత్యధికులు ప్రభుత్వ శాఖలో పని చేయడానికి ఆసక్తి చూపటం లేదని సమాచారం. ఎందుకంటే ప్రైవేట్ వైద్యుల నెలవారీ ఆదాయమే ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తుంది. డాక్టర్ చదవడానికి ఎంత ఖర్చు పెట్టాం..?ఆసుపత్రి ఏర్పాటుకు ఎంత డబ్బు వెచ్చించాం..? అనే లెక్కలు వేసు కొని వారు నెల, రోజు వారీ టార్గెట్లు విధించుకుంటున్నట్లు సమాచారం. కన్సల్టేషన్ ఫీజు మొదలు శ(క్తి)స్త్ర చికిత్సల వరకు డబ్బు చుట్టూ తిరుగుతున్నారని రోగులు చర్చించుకుంటున్నారు. దీంతో ప్రైవేట్ వైద్యుల్లో అనేక మంది అద్దె భవనాల్లో ప్రాక్టీస్ ప్రారంభించి అనతికాలంలోనే కోట్లకు పడగలెత్తి పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**- శ(క్తి)స్త్ర చికిత్సల దందా..!**
ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న ప్రైవేటు నర్సింగ్ హోంలో సాధారణ కాన్పు కోసం వస్తే కోతలు తప్పడం లేదని గర్భిణీ బంధువులు తెలుపుతున్నారు. నెలలు తరబడి ప్రైవేటు వైద్యశాల వైద్యులు చెప్పిన ప్రకారం జాగ్రత్తలు తీసుకున్న చివరికి కోత తప్పడం లేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. గర్భం దాల్చిన నుంచి బిడ్డకు జన్మనిచ్చేవరకు వేలాధి రూపాయలు ఖర్చు చేసి చివరకు సాధారణ ప్రసవం...

• వివరాలు 2లో

## మాయలూరు, అళ్లగడ్డ మధ్య.. రాక పోకలు బంద్



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 18,ప్రభాతవార్త**
కోవెలకుంట్ల సబ్ డివిజన్‌లో గురువారము తెల్లవారుజామును కుండ పోత వర్షము కురిసింది. దీనితో సబ్‌డివిజన్ పరిదిలో ఉన్న వాగులు వంకలు ఉదృతంగా ప్రవహించాయి. అలాగే కుందూనది ఉప్పొంగింది. గత 10రోజులుగా నిత్యము వర్షము కురుస్తునే ఉంది. దీనితో జలాశయాలు పూర్తిగా నిండాయి. దీనితో ప్రాజెక్టుల పరిరక్షణ కోసం జలవనరులశాఖ ప్రాజెక్టుల నీటిమట్టం సామర్థ్యము దృశ్య వచ్చిన వరద నీటికి కిందకు వదలు తున్నారు. దీనితో జిల్లాలోని అన్ని వాగులతో పాటు కెసి, యసఅర్‌బిసి, తెలుగుగంగ కాలువలు చాలా ఉగ్రరూపముతో ప్రవహిస్తున్నాయి. దీనికి తోడు నిత్యము వర్షము పడుతునే ఉంది. అందులో బాగంగా గురువారము తెల్లవారుజాము ఉన్నటుండి బారీ ఉరుములతో కుండ పోత వర్షము పడింది.దానితో లోతుట్టు ప్రాంతాలు మొత్తం జలదిగ్భందములో చిక్కుకున్నాయి. ముఖ్యంగా కోవెలకుంట్ల మండలంలోని కంపమల్ల ఎస్సి కాలనీని కుందూ నది చుట్టుముట్టింది దీనీతో కాలనీలోని ఇళ్లలోకి వర్షము నీరు చేరాయి. దీనితో కాలనీవాసులు బలోదిబో మంటు నిత్యావసర వస్తువులను కొన్నింటిని బయటకు తీశారు మిగతావి కుందూ పాలు అయ్యాయని బాదితులు అంటున్నారు. అలాగే ఉయ్యాలవాడమండలంలోని హరివరము గ్రామంలో కుందూ నది ఎస్సి కాలనీని చుట్టుముట్టింది. దీనితో కాలనీలోని మొత్తంఇళ్లలోకి వరద నీరు చేరింది.దీనితో కాలనీ మహిళలు యంపికి వీడియో ద్వారా సమాచారము చేరవేశారు. అమె స్పందించి అక్కడికి అదికారులు పంపించారు.అలాగే ఉయ్యాలవాడ మండలంలోబారీ అతిబారీ కుండ పోత వర్షము ఏకంగా రెండు గంటల పాటు కురువడము కొండుపల్లె, ఇంసేదు గ్రామాల మధ్య ఉన్న కుందరవాగు తీవ్ర రూపము దాల్చింది. దీనితో మాయలూరు అళ్లగడ్డ అర్అండ్‌బి రహదారిలో రాక పోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. నిత్యము వర్షము





కురుస్తుండటముతో రైతులకు సంబందించిన పోలాలు పూర్తిగా బీరు పోలాలుగా మారాయి ఈసారి రబీ పంటలు సాగు చేస్తామో లేదో అనే అనుమానము రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఈ కుండ పోతవర్షానికి రైతులు సాగు చేసిన పత్తి, కంది, మినుము, మిరప పంటకు అపార నష్టాము వాటిలింది.

## భవనాశి, పడెవాగుల విస్తీర్ణ పనులు చేపట్టండి..!

: ప్రతి సంవత్సరం రైతులు సాగు చేసిన పంటలకు పెద్దఎత్తున్న నష్టం
: విఆర్ఎస్పీ గేట్లు ఎత్తిన ప్రతిసారి రైతన్నలకు భారీనష్టం
: అధిక వర్షాలతో వాగులు, చెరువులు, ప్రాజెక్టులు ఉప్పొంగడంతో వేల ఎకరాలు వరదమయం





**ఆత్మకూరు,సెప్టెంబర్18,ప్రభాతవార్త:**
భారీ వర్షాలు రైతులు సాగుచేసిన పంటలు నీటిలో మునిగి చేతికి వచ్చే సమయంలో అధిక వర్షాలతో వాగులు ఉప్పొంగి రైతుల పంట పొలాలో వర్షపునీరు నిలిచి రైతన్నలకు భారీ ఎత్తున్న నష్టం వాటిలింది. ఈ నష్టానికి ప్రధాన కారణం భవనాశి, పడె వాగులను విస్తీర్ణ పనులు చేపడితే తప్పా రైతులకు మంచి జరగదు. విఆర్ఎస్పీ గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలిన ప్రతిసారి భారీ వరదలతో రైతులు పంట నష్టం జరుగుతుంది. గత రెండు నెలలుగా ఎడతెరిపి లేని వర్షాలతో రైతులు సాగు చేసిన మొక్కజోన్న, మిరప, మినుము, తదితర పంటలు భారీ ఎత్తున్న నష్టపోయిన్నట్లు అధికార యంత్రాంగం అంచనాలు వేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో రైతన్నలకు అన్ని విదాలుగా తోడ్పాటు అందించాల్సి ఉంది. మరోవైపు ఇరిగేషన్ అధికారులు చొరవ తీసుకోని భవనాశి వాగు అక్రమణకు గురి కావడంతో ఈ కాల్వ విస్తీర్ణం చేస్తే నీటి వరద ప్రభావం తగ్గి రైతులకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండల పరిధిలోని దుద్యాల గ్రామ సమీపంలో పడెవాగు భారీ వర్షాలతో రైతుల సాగుచేసిన పంట పొలాలు నీటి మునిగి ప్రతి సంవత్సరం నష్టం వాటిలుతుందని రైతులు వాపోతున్నారు. వీటితో పాటు వరద రాజస్వామి ప్రాజెక్టు క్రింద ప్రధానమైన కాల్వలు ఆ వాగులో కలిసి ప్రవహిస్తాయని అన్నారు. భారీ వర్షాలతో ఉప్పొంగి పారీన వాగులు, చెరువులు ప్రాజెక్టులతో రైతులకు పెద్దఎత్తున్న నష్టం వాటిలిందని గ్రామీణ ప్రాంత ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రతి రైతుకు ఎకరాకు నష్టం వేలలో వాటిలిందని గుర్తు చేశారు. ప్రస్తుతం భారీ వర్షాలతో నష్టపోయిన రైతులందరికి సమన్వయం చేసే విదంగా అధికారులు చొరవ తీసుకోవాలని రైతులు వాపోతున్నారు.

**పడెవాగు విస్తీర్ణ పనులు చేపడితే రైతులకు ఉపయోగం...** దుద్యాల గ్రామ రైతు మార్తాన్‌రెడ్డి

ఖరీఫ్ సిజన్‌లో సాగు చేస్తున్న రైతన్నలకు వర్షాకాలంలో ప్రతి సంవత్సరం పడెవాగు విస్తీర్ణ పనులు చేపట్టకపోవడంతో అడుగడుగున నష్టపోతున్నారని నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండల పరిధిలోని దుద్యాల గ్రామానికి చెందిన రైతు మార్తాన్‌రెడ్డి వాపోయారు. గత రెండు నెలల నుంచి భారీ వర్షాలు రావడంతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రధానంగా విఆర్ఎస్పీ గేట్లు ఎత్తడంతో ఆ వరద అంతా దుద్యాల గ్రామ రైతుల పంట పొలాలో నిలిచి పెద్దఎత్తున్న నష్టం వాటిలుతుందని అన్నారు. వంద ఎకరాల సాగు చేస్తున్న రైతులకు ఈ వాగులు ఇరిగేషన్ అధికారులు.. భవనాశి, పడెవాగుల విస్తీర్ణ పనులు చేపట్టండి..!

## ప్రతి ఇంటికి నిత్యావసర సరుకులు పంపిణీ

**- భూమా జగత్ విఖ్యాతరెడ్డి**

**చాగలమర్రి,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**
చాగలమర్రి మండలంలో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షాల వల్ల నేలంపాడు గ్రామంలో ఇళ్లలోనికి నీరు వచ్చి ఇబ్బందులు పడుతున్న ప్రతి ఇంటికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని నియోజకవర్గ టిడిపినాయకులను యువనేత భూమాజగత్ విఖ్యాతరెడ్డి కోరారు. గురువారం ఆయన మండలంలోని నేలంపాడు గ్రామాన్ని సందర్శించి బాధితులను పరామర్శించి కలెక్టర్, ఆర్‌డిఓతో మాట్లాడి బాధితులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం భూమాజగత్ విఖ్యాతరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని టిడిపి నాయకులకు, సంబంధిత అధికారులకు గ్రామంలో ఏ సమస్య ఉన్నా దగ్గరుండి చూసుకోవాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా నీటమునిగిన కుటుంబాలకు సాయం చేయాలన్నారు. పంటనష్టం, ఆస్తినష్టం జరిగిన ప్రతి కుటుంబానికి టిడిపి అండగా ఉండి న్యాయం చేస్తుందని భూమాజగత్ విఖ్యాతరెడ్డి భరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల కన్వీనర్ నరసింహారెడ్డి, నేలంపాడు గ్రామ టిడిపి నాయకులు జనార్ధన్‌రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి,టిడిపినాయకులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్ లో విషపురుగు కాటు

- విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్తపడ్డ సిబ్బంది
- ఏడాది క్రితం విద్యార్థికి కరిచిన పాము
- గతంలో హాస్టల్‌లో 20విద్యార్థినిలకు కరిచిన ఎలుకలు
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

**గోనెగండ్ల, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** గోనెగండ్ల మండల పరిధిలోని మోడల్ స్కూల్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్న క్రిష్ణవేణమ్మకు బుధవారం ఉదయం గుర్తు తెలియని విషపురుగు ఫిజిక్స్ ల్యాబ్‌ను శుభ్రం చేస్తుండగా కాలుకు కాటు వేసింది. అయితే పాఠశాల సిబ్బంది ఈ విషయాన్ని బయటకు పొక్కనీయకుండా జాగ్రత్త పడ్డారు. దీంతో విషయం అలస్యంగా వెలుగులోకి వచ్చింది, అందిన సమాచారం మేరకు క్రిష్ణవేణమ్మ బుధవారం ఉదయం పాఠశాలలోని గదులను శుభ్రం చేసే కార్యక్రమంలో బాగంగా ఫిజిక్స్ ల్యాబ్‌కు వెళ్లి శుభ్రం చేస్తుండగా గుర్తు తెలియని విషపురుగు కాటు వేసింది. కాలికి రెండు కాట్లు కూడా ఉన్నాయి. విషయం తెలుసుకున్న సిబ్బంది గోనెగండ్లకు చెందిన పాములు పట్టే వ్యక్తిని పిలిపించి రూములో వెతకగా అక్కడ పాము తిరుగుతున్నట్లు గుర్తించారు. అలాగే గోడలకు రంధ్రాలు ఉండటంతో పాము చిక్కలేదు. అయితే అక్కడ తేళ్లు ఉన్నాయి. వాటిని చంపివేశారు. క్రిష్ణవేణమ్మను స్థానికంగా నాటువైద్యం చేయించి అనంతరం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వైద్య చికిత్సలు చేయించారు. ఏలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారని తెలిసింది. అయితే పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా గత ఏడాది ఇదే పాఠశాలలో ఇంటర్‌మీడియట్ పిల్లవాడికి తరగతి గదిలోనే పాటు కారిచింది. అలాగే గతంలో ఇదే పాఠశాలలోని బాలికల హస్టల్‌లో ఉన్న 20 మంది విద్యార్థినిలకు ఎలుకలు కరచిన సంఘటన జరిగింది. జరిగిన సంఘటనలను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**- డీఈవో దృష్టికి తీసుకువెళతా - రామాంజినేయులు, ఏంఈవో గోనెగండ్ల.**

బుధవారం జరిగిన సంఘటనను పాఠశాల సిబ్బంది మా దృష్టికి తీసుకురాలేదు. కొంతమంది సిబ్బంది ద్వార గురువారం సాయంత్రం విషయం తెలుసుకున్నారు. పాఠశాల సిబ్బందితో విచారణ జరపగా విషపురుగు కాటు వేసింది వాస్తవం అయితే స్వీపర్ క్రిష్ణవేణమ్మ ఆరోగ్యంగా ఉంది. గతంలో కూడా విద్యార్థికి పాముకాటు వేసింది. విద్యార్థిలను ఎలుకలు కరవడం జరిగింది. బుధవారం జరిగిన విషయంను డీఈవో దృష్టికి తీసుకువెలుతున్నట్లు ఎంఈవో రామాంజినేయులు తెలిపారు.

**- పలుమార్లు సమస్యను ప్రిన్సిపల్ దృష్టికి తీసుకువెళ్లిన స్పందించలేదు : గౌస్ మోడల్ స్కూల్ విద్యాకమిటీ ఛైర్మన్**

పాఠశాల చుట్టు ముళ్ల పొదలు నిండిపోయాయి. దీంతో పాఠశాల చుట్టు విషపుగులు, పాములు, తేళ్ల తిరుగుతున్నాయి, గతంలో విద్యార్థికి పాటు కాటు వేసింది. అప్పటి నుంచి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపల్‌ను కొరినప్పటికి మేము చెప్పిన మాటలు పట్టించుకోలేదు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం జరిగిన సంఘటనను దాచడం దారుణం, స్వీపర్ ప్రాణానికి ఎమైన జరిగి ఉంటే దానికి బాద్యులు ఎవరు అని పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ గౌస్ ప్రశ్నించారు. జరిగిన సంఘటనలను అన్నింటిని కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానన్నారు.

## చేతకాక చేతులెత్తేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**ఆదోని, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**



ఏ హోదాతో మాట్లాడుతున్నారు భూపాల్ చౌదరి గారు. పి అంటే బీజేపీ, పి అంటే టీడీపీ, పి అంటే జనసేన ఈ మూడు పి లు కలిసి కూటమిగా ప్రజలను మోసం చేయడానికే కంకణం కట్టుకున్నాయని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాయినాథ్ మండిపడ్డారు. వైద్య విద్యాలయాన్ని నిర్మించడం రాష్ట్ర ప్రభుత్వం చేతకాక చేతులెత్తేస్తున్నామని చెప్పడానికే భూపాల్ చౌదరి మీడియా ముందుకొచ్చినట్టుంది అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంపై భురదచల్లే పనిగా పెట్టుకున్న కూటమి నాయకులకు ఒకటే ప్రశ్నిస్తున్న. ప్రభుత్వ తప్పిదాల్ని ప్రశ్నించే పార్టీ జనసేన అని అంటున్న మల్లప్ప కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒకటిన్నర సంవత్సర కాలం నుండి ఏమి చేశారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. పబ్లిక్ ప్రవేట్ పట్నార్షిప్ పేరుతో ప్రజలకు మభ్యపెడుతూ మోసం చేస్తున్న ప్రభుత్వంపై భవిష్యత్తులో బుద్ధిచెప్పే రోజులు వస్తాయన్నారు. కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి ప్రజలకు ఉచిత వైద్య, విద్య అందకుండా దూరం చేస్తున్నారన్నారు. ఆదోనిలో నిర్మిస్తున్న వైద్య కళాశాలను చూసి విద్యార్థుల కలలను, ఆశలను నిర్వీర్యం చేసే ప్రయత్నమే ఈ పీపీపీ పథకమన్నారు. ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పి పద్ధతినీ కాంగ్రెస్ వ్యతిరేకిస్తుంది అని అన్నారు విద్యార్థుల భవిష్యత్తుకు మద్దతుగా ప్రజా ప్రయోజన ఉద్యమం చేపడతామని అన్నారు. మాజీ కౌన్సిలర్ దిలీప్ దోకా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి రావు, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు శ్రీనిథ్ రాయల్, పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న మహిళ అరెస్ట్

**- 96 ప్యాకెట్ల కర్ణాటక మద్యం స్వాధీనం**

**మంత్రాలయం, సెప్టెంబరు18, ప్రభాతవార ;**



ఆదోని పట్టణానికి చెందిన సుబ్బమ్మ అనే మహిళ 96 కర్ణాటక మద్యం ప్యాకెట్లతో పోలీసులకు గురువారం పట్టుబడ్డారు. మాధవరం చెక్‌పోస్టు వద్ద సీఐ ప్రసాదరావు, ఎమ్మిగనూరు సిబ్బంది కలిసి తనిఖీలు చేస్తుండగా సదరు మహిళ పట్టుబట్టారు. ఆమె వద్ద ఉన్న 96 కర్ణాటక ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి జైలుకు తరలిస్తామని సీఐ ప్రసాదరావు తెలిపారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు.

## సబ్‌జైలును తనిఖీ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**- లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి తరపున ఉచిత న్యాయవాదిని నియమిస్తాం**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి**

**ఆదోనిలీగల్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త;**



జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి గురువారం ఆదోని పట్టణంలోని సబ్‌జైలును తనిఖీ చేశారు. జైలు ప్రాంగణాన్ని పరిశీలించి ఖైదీల యోగక్షేమాలను, ఆహార సరఫరా, వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి మాట్లాడుతూ ముద్దాయిలందరికీ ఉచిత న్యాయవాది కల్పించే వెసులుబాటు ఉందన్నారు. ఎవరికైనా ఆర్థికస్తోమత లేనివ వారు ఉంటే వారికి లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి తరపున ఉచిత న్యాయవాదిని నియమిస్తామని ముద్దాయిలకు తెలియజేశారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మాణంలో ఉన్న కోర్టు సముదాయాన్ని పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణం పనులు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. 2వ అదనపు జిల్లా న్యామూర్తి పి.జె.సుధ, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ లీలా వెంకటశేషాద్రి, సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞనారాయణ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అర్చన, డాక్టర్ విష్ణు, జైలు సూపరింటెండెంట్ నజీర్‌అహ్మద్, లీగల్ ఎయిడ్ న్యాయవాది సి.ఆనంద్, జైలు సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు చేపట్టే ఛలో మెడికల్ కాలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పిలుపు**

**ఆదోనిలీగల్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త;**



ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ యువజన విభాగం మరియు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం జరగబోయే ఛలో మెడికల్ కాలేజ్ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజల భవిష్యత్‌ను, పేద విద్యార్థుల చదువును కాపాడే ఈ పోరాటంలో ప్రతిఒక్కరూ కలిసివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం విరమించుకునేంతవరకు పోరాటాలు సాగిస్తూనే ఉండాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ ఫయాజ్‌అహ్మద్, రాంపూర్ ఇదాయత్, సన్నీ, వైఎస్సార్సీపీ పట్టణాధ్యక్షులు దేవా, యువజన విభాగం అధ్యక్షులు ఆసిఫ్, నల్లారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసోబు, ఆరేకల్ రాముడు, సాంబ, బీమా పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ విగ్రహానికి స్థలం ఇవ్వండి

**చాగలమర్రి, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :**



మండలకేంద్రమైన చాగలమర్రిలోని ఆసుపత్రి సమీపంలో మన రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి తారకరామారావు విగ్రహం ఏర్పాటుకు స్థలం ఇవ్వాలని టిడిపి పట్టణ అధ్యక్షులు మౌలాలి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి తారకేశ్వరికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కేరళ ఆసుపత్రి సమీపంలో ప్రభుత్వ బయలు స్థలం ఉందని, దానిని మాజీముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, స్వర్గీయ భూమదంపతుల విగ్రహాల ఏర్పాటుకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొలిమి బాబు, షరీఫ్, సింగిల్‌విండో అధ్యక్షులు హుసేన్‌రెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ గౌస్‌మొహిద్దీన్, బ్రహ్మానందరెడ్డి, నాగూర్, కొలిమిహుసేన్, రాజేష్, జోసెఫ్, ప్రకాష్‌రావు, పాల్గొన్నారు.

## ఛలో మెడికల్ కళాశాల కార్యక్రమానికి అనుమతులు లేవు

**- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం**

**- గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి**



**గడివేముల, సెప్టెంబరు18, ప్రభాతవార్త;** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ నాయకులు ఈనెల 19న (శుక్రవారం) నంద్యాలలో చేపట్టనున్న ఛలో మెడికల్ కళాశాల కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, పోలీసుశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేవని గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎస్ఐ మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా ఛలో మెడికల్ కాలేజీ కార్యక్రమాన్ని అక్కడ నిర్వహించేందుకు అనుమతులు లేవన్నారు. ఎవరైనా గడివేముల మండలం నుంచి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ వెళ్లవద్దన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి వెళితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## బిజెపి బలోపేతానికి ప్రతిఫలం

**- శ్రీశైలం ట్రస్టుబోర్డు చైర్మన్‌గా రమేష్‌నాయుడు**

**- రాష్ట్రపార్టీ నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు**

**నంద్యాల, సెప్టెంబరు 18, ప్రభాతవార్త ప్రతినిధి :**



శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్‌గా పోతుగుంట రమేష్‌నాయుడు నియామకం నంద్యాల జిల్లాకు గర్వకారణమని జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు తెలిపారు. ఉమ్మడిజిల్లాలోను, నూతన నంద్యాల జిల్లాలోను పార్టీని బలోపేతం చేయడానికి ఆయన కృషి చరిత్రాత్మకమని కొనియాడారు. కమిటీల ఏర్పాటు, సభ్యత్వనమోదు లక్షసాధన, పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపడం వంటి కార్యక్రమాలతో రమేష్‌నాయుడు పార్టీని గ్రామస్థాయికి చేర్చాలని గుర్తు చేశారు. నాయకులు, కార్యకర్తలను ఒక చోట చేర్చి బిజెపి బలోపేతానికి కృషి చేసిన రమేష్‌నాయుడుకు ఈ పదవి దక్కడం ప్రతి కార్యకర్త గర్వించదగ్గ విషయమన్నారు. నంద్యాల జిల్లా నుంచి రాష్ట్రం గుర్తించి శ్రీశైలం వంటి పవిత్రమైన దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ పదవి ఇవ్వడం బిజెపి బలాన్ని మరింత పెంచుతుందన్నారు. ఈ మేరకు ఆయన రాష్ట్రన్యాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకంతో నంద్యాల జిల్లా కార్యకర్తల్లో అపార సంతోషం వెల్లివిరిసింది. రమేష్‌నాయుడు పార్టీకి చేసిన సేవలను రాష్ట్రం గుర్తించడం పట్ల పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బైక్ జాతాను జయప్రదం చేయండి -యుటిఎఫ్

**డోన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**




ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి విముక్తి కలిగించాలని కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల15 నుంచి 19వతేది వరకు నిర్వహిస్తున్న బైక్ జాతాను జయప్రదం చేయాలని యుటిఎఫ్ నంద్యాల జిల్లా గౌరవఅధ్యక్షులు సుబ్బరాయుడు అన్నారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో గురువారం ఆయన యుటిఎఫ్ సీనియర్ నాయకులు యన్.ఎస్.బాబు, జిల్లా, మండల నాయకులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. సుబ్బరాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలన్నారు. పిఆర్‌సి కమిటీని నియమించాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలకు తప్పక ప్రకటించాలన్నారు. ఇప్పటికే రణభేరి బైక్ జాతా వివిధ జిల్లాల్లో విజయవంతంగా నిర్వహించబడుతూ ఈనెల19న డోన్‌కు చేరకుంటుందన్నారు. డోన్ పట్టణ సమీపంలోని సున్నపుబట్టీల వద్దకు డోన్, ప్యాపిలి మండలాల యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని యుటిఎఫ్ నంద్యాల జిల్లా గౌరవఅధ్యక్షులు సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు ఎన్.ఎస్.బాబు కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు కేశవరెడ్డి, జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్య క్షులు రామమూర్తి, డోన్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి గోపాల్, ప్యాపిలి యుటిఎఫ్ అధ్యక్షులు రమేష్‌నాయుడు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు అబ్దుల్‌లతీఫ్, అంజనప్ప, చంద్రమోహన్, శ్రీనివాసరెడ్డి, మధు, కృష్ణనాయక్, రాజాకుళ్లయప్ప, సంజీవరాయుడు, బాలరంగారెడ్డి, రవిచంద్ర, జగన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలకు హాజరు కావాలని

**: బీసీ రాజారెడ్డికి ప్రత్యేక ఆహ్వానం**

**బనగానపల్లె రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**



దసరా పండుగ సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని కొండ పేట అమ్మవారిశాలలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో జరిగే శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు హాజరు కావాలని ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికామ్ అడ్వైజరీ మెంబెర్, అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని ఆర్యవైశ్యులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ, ఆర్యవైశ్యులందరు ఐకమత్యంతో ప్రతి యేటా దేవి శరనవరాత్రి వేడుకలను ఎంతో పవిత్రంగా భక్తిశ్రద్దలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు శరనవరాత్రి వేడుకలకు హాజరై అమ్మవారి ని దర్శించుకుంటాన్ననారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ గాధంశెట్టి వేణుగోపాల్, సెక్రటరీ శ్రీ రామ సుబ్రహ్మణ్యం, సాయిరాం, భరతుడు, కాసుల జంగం శెట్టి, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## కిట్ల పంపిణి, డబ్బులు అందలేని ఎంఈవో అఫీసు సిబ్బంది గగ్గోరు

**- జిల్లాలో మన మండలమే స్వాహాచేయడంలో ముందుందని రాసుకోండి - ఎంఈవో నిర్లక్ష్య సమాధానం**

**బేతంచెర్ల, సెప్టెంబర్ 18, ప్రభాతవార్తః**



రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి ఉన్నత విలువలు కలిగిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యార్థులకు సర్వేపల్లి రాధకృష్ణ పేరుతో పుస్తకాలు, బ్యాగులతో కూడిన కిట్లను అందించడంలో భాగంగా పనిచేసిన ఎంఈవో అఫీసు సిబ్బందికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వడం లేదని గగ్గోలు పెడుతున్నారు. దీనిపై ఎంఈవో-2ను వివరణ అడగ్గా జిల్లాలో ఈడబ్బులను స్వాహాచేయడంలో మండలమే ముందుందని రాసుకోండని నిర్లక్ష్య సమాధానం ఇవ్వడం గమనార్హం. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకు సర్వేపల్లి రాధకృష్ణ విద్యాకానుక కిట్లను చేరవేయడంలో 11 మంది ఎంఈవో అఫీసు సిబ్బంది పనిచేయడం జరిగింది. వీరికి సంబంధిత పనికిగాను రూ.51 వేలు ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. అధికారులు ఆ సొమ్మును డ్రాచేసి అడిగితే తమకు ఏవో సాకులు చెబుతూ తప్పించుకుంటున్నారని సిబ్బంది గగ్గోలు పెడుతున్నారు. దీనిపై ఎంఈవో-2ను జిల్లాలో కొన్ని మండలాలతో పాటు మన మండలంలో కూడ కిట్ల పంపిణిలో సిబ్బందికి వచ్చిన పారితోషకపు నిధులు స్వాహా అయ్యాయని ఫిర్యాదు వచ్చిందని వివరణ కోరగా జిల్లాలో మన మండలమే ముందుందని రాసుకోండని నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం గమనార్హం.

## బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

**వెల్దుర్తి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**



వెల్దుర్తి పట్టణానికి చెందిన ఆర్యవైశ్యసంఘం నాయకులు, వ్యాపారవేత్త సముద్రాల వెంకటేశ్వర్లు ఈనెల16న మంగళవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి గురువారం వెల్దుర్తికి చేరుకొని అతని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్నతో కలిసి సముద్రాల వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ఓదార్చి ధైర్యం చెప్పారు. ముందుగా మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి, జిల్లాఆర్యవైశ్యసంఘం నాయకులు తిరివీధి రమేష్, కాంట్రాక్టర్ యల్లనాగిరెడ్డి సముద్రాల వెంకటేశ్వర్లు మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి తమ సంతాపం తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. కుటుంబసభ్యులను వారు ఓదార్చరు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం నాయకులు సముద్రాల శ్రీరాములు, సముద్రాల జనార్ధన్, సముద్రాల సురేష్, ఏ.సుధాకర్, ఒంగోలుసాయి, ఏ.కిరణ్, ఏ.కళ్యాణ్, సి.కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## శస్త్రచికిత్సల.. దందా..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** కాకపోవడం పట్ల ప్రైవేటు వైద్యులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న ఆర్ఎంపి, ఆశా వర్కర్లకు కమీషన్ల ఆశ చూపి వారిని ప్రభుత్వ వైద్యశాలలకు తీసుకెళ్ళకుండా ప్రైవేటు నర్సింగ్ హోంకు సాగనంపుతున్నట్లు సమాచారం. ఈ నర్సింగ్ హోంలో వైద్యశాల ప్రారంభించినప్పటి నుంచి నేటి వరకు కొంతమంది గర్భిణీలు వైద్యుల నిర్లక్ష్యం వల్ల మృతి చెందినట్లు సమాచారం. మృతి చెందిన గర్భిణీ బంధువులు వైద్యులపై వాగ్వివాదానికి దిగితే రాజకీయ పలుకుబడితో వారిని భయభ్రాంతులకు గురిచేసి సెటిల్‌మెంట్ చేసి పంపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు నిదర్శనం గత కొద్ది రోజుల క్రితం ఓ నిండు గర్భిణీ వైద్యుల నిర్లక్ష్యం వల్ల మృతి చెందిన కుటుంబ సభ్యులకు భారీ మొత్తంలో సెటిల్‌మెంట్ చేసిన సంఘటనే సాక్ష్యంగా చెప్పవచ్చు అంటున్నారు ప్రజలు. ఇలా ఎమ్మిగనూరులో శస్త్రచికిత్సలు కూడా సిబ్బందితో చేయిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నర్సింగ్ హోంలో దందా మూడు కాన్పులు..ఆరు కోతలుగా విరాజిల్లుతుంది.

**- నిజాలను బయట పెట్టేదెవరు.?**

ఎమ్మిగనూరు పట్టణంలో ప్రైవేటు వైద్యం పద్దతిగా సాగడం లేదు. ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. శస్త్రచికిత్సలు, అనస్తీషియా, ఔషదాల వినియోగంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అనుభవం, అర్హత లేని వారితో చికిత్స చేయిస్తున్నట్లు సమాచారం. సంతాన సాఫల్య చికిత్సలో మరణం సంభవించడానికి అనస్తీషియా పరిమితికి మించి ఇవ్వడమే కారణమన్న ఆరోపణలు వచ్చాయి. కానీ నిజాలను బయట పెట్టేదెవరు.? మరో ప్రైవేట్ వైద్యశాలలో తీవ్ర రక్త స్రావంతో ప్రసవానంతర ం మహిళ మరణించడానికి వైద్యంలో నిర్లక్షమే కారణమని స్పష్టంగా అర్థమౌతున్నా..ప్రైవేట్ నర్సింగ్ హోం , ఆసుపత్రులపై చర్యలు ఏవి.? వైఎస్ఆర్ సర్కిల్ నందు రిటైర్డ్ డాక్టర్ చేతిలో శిశువు మరణం విషయంలోనూ ఎన్నెన్నో అనుమానాలు. బాధితులు ఆ సమయంలో ఆందోళనకు దిగడం..అధికారులు బీరాలు పలకడం మినహా..పటిష్టమైన చర్యలు లేవు. బాధ్యులకు శిక్ష పడింది లేదు. ఇలాగైతే..వైద్యం ఎలా బాగుపడుతుంది..? జిల్లా కలెక్టర్ గారే ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**- నేరుగా జిల్లా అధికారులే తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది..సత్యవతి డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ**

ఎమ్మిగనూరు పట్టణంలో ఓ ప్రైవేట్ నర్సింగ్ హోంలో ఓ నిండు గర్భిణీ మృతిపై విచారణ నిమిత్తం మంగళవారం రోజున రావడం జరిగింది. అయితే నర్సింగ్ హోం వైద్యుల నుంచి వివిధ రికార్డులను తీసుకోవడం జరిగింది. జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు నేరుగా నర్సింగ్ హోంకు వచ్చి తనిఖీలు నిర్వహించి పూర్తి స్థాయిలో విచారణ చేసి అనంతరం వారు ఇచ్చే నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## సైబర్ నేరగాళ్లతో.. జర భద్రం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అకౌంట్లలోని డబ్బు కొల్లగొడుతున్నారు. అకౌంట్లలో డబ్బు పోయాక బాదితులు పోలీసులకు పిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోతుంది. ఆ తర్వాత అకౌంట్ నుండి మరల డబ్బు విత్ డ్రా కాకుండా ఫ్రీజ్ చేయటం జరిగుతుంది. పోయిన డబ్బు తిరిగి వస్తాదో లేదో గ్యారెంటీ లేదు. ఇటీవల ఇంటెలిజెన్సీ, సి.బి.ఐ తదితర పోలీసు సంస్థల పేరిట ఫేక్ కాల్స్ చేస్తూ మీ పిల్లలు, మీ వాళ్ళు మా కష్టడీ లో ఉన్నారని బెదిరించటం చేశారు. అంటే ఆ రూపాల్లో కూడా డబ్బు వసూళ్ళకు దందాలు చేయటం జరిగింది. ఈ వ్యవహారంపై పోలీసు వర్గాలు కూడా ప్రజల్ని చైతన్య పరచి అప్రమత్తం చేశాయి . ఇటీవల రుణాలు ఇచ్చే ఖీప్రైవేట్ యాప్ లు కూడా బ్లాక్మెయిల్ చేస్తూ ఆర్థిక దోపిడీలకు పాల్పడుతున్నాయి .చిన్న చిన్న మొత్తాలు 5వేలు , 10 వేలు, 20 వేల వరకు స్పాట్ రుణాలు ఇచ్చి పరిమిత కాల వ్యవధిలో చెల్లించక పోతే భయంకరమైన టార్చర్ను చూపిస్తున్నాయి. అవసరాల కోసం యువతీ, యువకులు, గృహిణులు మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించకపోతే బ్లాక్ మెయిల్కు దిగుతున్నాయి. వారి వద్ద ముందుగానే ఉన్న కె.వై.సిలు, ఫోటోలను నగ్నంగా మార్ఫింగ్ చేసి ఫోన్లకు వ్యాట్సప్ మేసేజ్లు పెడుతున్నారు. తీసుకున్న అప్పు తక్షణం చెల్లించకపోతే సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని హెచ్చరిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తుండటం గమనార్హం , దీంతో ఆందోళనకు గురయిన యువతీ, యువకులు గృహిణులు అనేక మంది ఆత్మహత్యలు చేసుకోవటం జరుగుతోంది. ఇటీవల నంద్యాలకు చెందిన కళ్యాన్ అనే యువకుడు బ్యాంకు లోన్ల 10 లక్షలు ఇప్పిస్తామని నమ్మించి దశల వారీగా రెండు లక్షరూపాయలు కాజేసాడు. అప్పు రాకపోగా ని రెండు లక్షల రూపాయలు మోసపోయాయని ఆలస్యంగా తెలుసుకుని లబోదిబోమని అతని వంతు ఆయింది. పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది. ఇలా ఎంతో మంది బాదితులు భయటికి చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఇలా రకరకాలుగ సైబర్ నేరగాళ్ల పెట్రేగి పోతున్నారు. దేశ భద్రతకు సంబందించిన వ్యవహారాల్లోనూ ఆలజడికి సైబర్ నేరస్థులు సాంకేతికతను వాడుతున్నారు. అలాగే మహిళల అంతర్గత వ్యవహారాలను సైబర్ సెక్స్ ఆక్రమ రవాణాకు పాల్పడుతూ బ్లాక్ మెయిల్ చేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు. రానున్న రోజుల్లో సైబర్ నేరాలు పెట్రేగి ప్రమాదం ఉంది. ఈ నేరాల పట్ల ప్రజలు చైతన్యంతో ఆప్రమత్తంగా ఉండాలి. పోలీసు నిఘా వర్గాలు సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలకు కళ్లెం వేయాల్సి ఉంది.

## భవనాశి, పడెవాగుల విస్తీర్ణ పనులు చేపట్టండి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చొరవ తీసుకొని విస్తీర్ణ పనులు చేపడితే రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని వివరించారు. భవనాశి వాగు విస్తీర్ణ పనులు చేపడితే రైతులకు పంట నష్టం తగ్గుముఖం.. ఆత్మకూరు మాజీ ఎంపిటిసి రైతు శివశంకర్‌శర్మ ... రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న, మినుము, మిరప పంటలు ప్రతి సంవత్సరం భవనాశి వాగు ఉప్పొంగి కరివేన గ్రామ రైతులకు పెద్దఎత్తున్న నష్టం వాటిలుతుందని ఆత్మకూరు మాజీ మండల ఎంపిటిసి రైతు శివశంకర్‌శర్మ అన్నారు. విఆర్ఎస్పీ గేట్లు ఎత్తడంతో రెండు ప్రధానమైన వాగులు ఉండడంతో ఈ వాగులు విస్తీర్ణం లేకపోవడంతోనే వేల ఎకరాల పంటలు నీటమునిగి రైతులు నష్టపోతున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వంలో రైతుల అభివృద్ధి కోసం నియోజకవర్గ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్ని విదాలుగా చొరవ తీసుకుంటున్నారని వివరించారు. నష్టపోయిన ప్రతి రైతుకు అన్ని విదాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. రైతులు పంట పొలాలకు భారీ వరద నీరు చేరకుండా విస్తీర్ణ పనులు చేపట్టాలని వివరించారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకా తప్పనిసరి

**- జిల్లా పశువైద్యాధికారి గోవింద్ నాయక్**

**బండిఆత్మకూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్తః**



పశువులకు గాలికుంటు నివారణ వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించాలని నంద్యాల జిల్లా పశువైద్యాధికారి డా.గోవింద్ నాయక్ తెలిపారు. గురువారం మండలంలోని ఈర్నపాడు, నారాయణపురం గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈర్నపాడు గ్రామంలో 650 పశువులకు, నారాయణపురంలో 400 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగిందన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధిసోకకుండా ముందస్తుగా నివారణ టీకాలు పాడిరైతులు వేయించుకోవాలని తెలిపారు. గెదేలు, తెల్లజాతి పశువుల్లో గాలికుంటు వ్యాధి అత్యధికంగా వస్తుందని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువులు గాలికుంటు వ్యాధి బారీనపడకుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పశువైద్యాధికారులు అనుషా, జోష్న, జేవివో సాయిచంద్, సునీల్‌కుమార్, సమీర, ప్రసన్న, జయశ్రీ, అర్జున్, సతీష్, శివశంకర్‌రెడ్డి, అటెండర్లు రామకృష్ణ, రమేష్, గోపాలమిత్ర శేఖర్ పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది పెడితే అందోళన చేస్తాం

**- వైసీపీ నేత భూమా కిశోర్‌రెడ్డి**

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్తః**

అకాల వర్షంతో మొక్కజొన్న పంట నష్టం, ధర పతనంతో రైతులు ఆర్థికంగా చాల నష్టపోయారని ఆళ్లగడ్డలో లారీ అసోసియేషన్ పేరుతో రైతులపై అధికభారం వేస్తు రైతులకు మరింత నష్టం కలిగిస్తున్నారని రైతులను ఇబ్బంది పెడితే అందోళన చేస్తామని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా కిశోర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం స్థానిక తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల మొక్కజొన్న రైతులకు పంట నష్టంతో ఆర్థిక దెబ్బతగిలిందన్నారు. అలాగే చేతికి వచ్చిన పంటను రోడ్లపై అరబోయగా అకాలవర్షం వల్ల పంటనానిపోయి రైతులు చాల ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం బాధ్యత వహించి మొక్కజొన్న రైతులకు ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలన్నారు. మొన్న ఉల్లి, నిన్న టమోటా, నేడు మొక్కజొన్న ఇలా రైతులు అన్నివిధాలుగా పూర్తిగా నష్టపోతున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు ఆళ్లగడ్డ మండలంలో 15 ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేశారని నంద్యాల జిల్లా నాయకులు, అధికారులు నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## వెల్దుర్తిలో వర్షాలకు కూలిన మట్టి మిద్దె

**వెల్దుర్తి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**



వెల్దుర్తి పట్టణంలోని 1వ వార్డులో నివాసముంటున్న కుమ్మరి పరుశరాముడు, విజయలక్ష్మీలకు చెందిన పురాతన మట్టి మిద్దె ఇటీవల కురుస్తున్న వర్షాలకు గురువారం మధ్యాహ్నం రెండు గదుల పై కప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. అయితే ఆ సమయంలో వారు ఇంటి బయట ఉండడంతో ప్రాణపాయం తప్పింది. ఆ ఇంట్లో 7గురు ఉంటున్నారు. వారు చిన్నపాటి హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తన కుమారుడు, కోడలు ఊరికి వెళ్లేందుకు అప్పుడే ఆ ఇంటి నుంచి బయటకు వచ్చారు. ఇంతలో ఆ మట్టిమిద్దె కూలింది. నిత్యావసరవస్తువులు సైతం ఆ మట్టిలో కలిసిపోయాయి. దాదాపు రూ.2లక్షలకు పైగా ఆస్తి నష్టం సంభవించినట్లు వారు తెలిపారు. తమకు పక్కా గృహం మంజూరు చేయాలంటూ చాలా కాలంగా నాయకులకు, అధికారులను వేడుకున్నా ఎవరు పట్టించుకోలేదన్నారు. తమకు పక్కాగృహం మంజూరు చేస్తే నిర్మాణం చేసుకుంటామన్నారు. తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు. ఈ విషయాన్ని మండల తహశీల్దార్‌కు విన్నవించుకున్నామన్నారు.

# సమాజంలో ఉత్తమైనది ఉపాధ్యాయ వృత్తి

**– ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం – ఎంఈఓలు సుభాన్, మురళీమోహన్‌రెడ్డి**



**పగిడ్యాల, సెప్టంబరు 18, ప్రభాతవార్త :** సమాజంలో ఉత్తమమైనది ఉపాధ్యాయ వృత్తి అనీ మండల విద్యాశాఖాది .కాధికారులు పి.సుభాన్, వై.మురళీమోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అదేవిధంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ ఉపాధ్యాయసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సన్మాన మహోత్సవం ఏర్పాటు చేశారు. ముందుగా జ్యోతిప్రజ్వలనం చేశారు. విద్యాశాశాఖ అధికారులు పి.సుభాన్, వై.మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురష్కరించుకని ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తువస్తున్నా మన్నారు. ఉపాధ్యాయ వృత్తి కన్నా మించిన వృత్తి లేదన్నారు. నెహ్రూనగర్‌లోని ఎంపిపిఎస్ పాఠశాలలో హెచ్ఎంగా శివరాముడు అంకితభావంతో పనిచేసి, ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దినందున శివరాముడు పాఠశాల అనీ పేరు రావడం విశేషమన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని పనిచేసి మంచి పేరుతీసుకుని రావాలనీ విద్యాశాఖాధికారులు పి.సుభాన్, వై.మురళీమోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఏపి మోడల్ స్కూల్ పిజిటి సి.వెంకటేశ్వర్లు, కస్తూర్బా బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ ఉష, ఎన్.గణపురం హెచ్ఎం ముర్తుజావలి, అదేవిధంగా మండలస్థాయిలో వివిధపాఠశాలలో పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 11మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను దుశ్శాలువాలు కప్పి పూలమాలువేసి ఘనంగా సన్మానం చేశారు. మండల విద్యాశాఖ అధికారులు పి.సుభాన్,



వై.మురళీమోహన్‌రెడ్డిలకు దుశ్శాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. స్థానిక జెడ్పీపాఠశాల విద్యార్థినీలు ప్రార్థనగేతానికి చేసిన నృత్యం అలరించింది. గురువులపై వినిపించిన నాగమదు నాయుడు కవిత అందరినీ అకట్టుకుంది. ఉపాధ్యాల సన్మాన కార్యాక్రమంలో ప్లెక్సీలో సర్వేపల్లి పోటోతోపాటు, సావిత్రిబాయి పూలే పోటో వేయించినందున రచయిత గుంపుల వెంకటేశ్వర్లు ఎంఈఓలను అభినందించారు. పగిడ్యాల, ముచ్చుమర్రి, ప్రాతకోట జెడ్పీపాఠశాలల హెచ్ఎంలు మధుసూధనరావు, నాగమ్మ, స్వర్ణలత, ఏపి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి, పిజిటి సి.వెంకటేశ్వర్లు, స్పెషల్ స్కూల్ హెచ్ఎం కన్నయ్యబాబు ఉపాధ్యాయులు ప్రసంగించారు. మండలంలోని అయా పాఠశాలల ఉపాధ్యాయులు ఎపిఎం కళావతి పాల్గొన్నారు.

## పశుగ్రాసం పెంచుకునే రైతులకు రాయితీ విత్తనాలు

**– వైరస్ వల్ల వచ్చే గాలికుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి – అసిస్టెంట్ డైరెక్టర్**



**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** పశుగ్రాసం పెంచుకునే రైతులకు రాయితీ విత్తనాలు పశువైద్యశాల నందు అందుబాటులో ఉంటాయిన పశుసంవర్ధకశాఖ సహాయక సంచాలకు వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం పాములపాడు పశువైద్యశాలను ఆయన అకస్మికంగా తనిఖీచేశారు. అసుపత్రిలోని రికార్డులు పరిశీలించారు. గాలికుంటు వ్యాధుల టీకాలు మండలంలోని అన్ని గ్రామాల్లో త్వరగా పూర్తిచేయాలని వైద్యాధికారిని అదేశించారు. ప్రతిగురువారం కోళ్ళకు కొప్పెర తెగులు నివారణ టీకాలు వేయాలన్నారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న గోకులాల షెడ్‌లను త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అదేశించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో 3240 ఆవులు, ఎద్దులు, 8,071 గేదెలు ఉన్నాయని గాలికుంటు వ్యాధి వైరస్ వల్ల వస్తుందని రైతులు దీన్నినిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. పశువులు, పాడి అభివృద్ధిచేసుకునే రైతులు 90 శాతం పైదూడలు పుట్టెందుకు ఎర్ర వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి భాస్కర్, వెటర్నరీ అసిస్టెంట్ స్వాతి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌టిఆర్ సర్కిల్ అధికారి విజయ్‌కుమార్‌కు మార్యదపూర్వక అభినందనలు

**: అటవీశాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి**

**: ఆత్మకూరు జూనియర్ ఫారెస్టు అసోసియేషన్ అధ్యక్షులు అనిల్**



**ఆత్మకూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** అటవీశాఖలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే విదంగా కృషి చేస్తానని భరోసా కల్పించడంతో జరిగిందని ఆత్మకూరు జూనియర్ ఫారెస్టు అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ అన్నారు. ఎన్ఎస్‌టిఆర్ సర్కిల్ ఎఫ్‌డిగా టైగర్ ప్రాజెక్టు ఫీల్డ్ డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయ్‌కుమార్‌కు ఆత్మకూరు ఫారెస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్యద పూర్వకంగా అభినందనలు తెలియజేశారు. అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ అటవీశాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై సమస్యలను పరిష్కరించే విదంగా ముందుంటానని అటవీశాఖ అధికారులకు భరోసా కల్పించారని అన్నారు. ముఖ్యంగా సర్కిల్ పరిధిలో వన్యప్రానులు, అడవి సంరక్షణ పర్యావరణంపై విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకోని వచ్చి బాధ్యతగా విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆత్మకూరు జూనియర్ ఫారెస్టు అసోసియేషన్ ఉపాధ్యాక్షులు సయ్యద్‌ఫీరా, ప్రధాన కార్యదర్శి తహీర్, జాయింట్ సెక్రటరి కావేరి, ట్రెజరర్ అబిదా, యూనియన్ సభ్యులు యూనిక, ఉమా, ఎఫ్ఎస్ఓలు మహనంది, బాష, ఎఫ్‌బిఓలు రాంబాబు, ఏబిఓలు పాల్గొన్నారు.

## ఉల్లి పంటను పరిశీలించిన తహాసిల్దార్



**తుగ్గలి, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలి గ్రామంలోని రైతులు వేసిన ఉల్లి పంటను తహాసిల్దార్ రవి, మండల వ్యవసాయశాఖ అధికారి సురేష్‌బాబు గురువారం పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఉల్లి పంటను వేసిన రైతులు దిగులు చెందాల్సిన అవసర లేదని, ఇంకా 30 రోజులకు పంట చేతికి వస్తుందని ఒక వారం గ్రేడింగ్ చేయాలని మంచి ధర వస్తుందన్నారు. మార్కెట్ యార్డ్‌కు తీసుకు వెళ్ళే సమయంలో అధికారుల సలహా తీసుకొని వెళ్ళాలని, గ్రేడింగ్ లేక పోతే తతక్కువ ధర పలుకుతుందన్నారు. మండలంలో ప్రస్తుతానికి ఉల్లి నాణ్యత బాగా ఉందని ఉద్యాన అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిఏ సూర్యప్రకాష్‌రెడ్డి, స్రవంతి, హార్టికల్చర్ ఏఈఓ సునీల్, వీఆర్వో పటేల్, రైతులు పాల్గొన్నారు.

## ఏసియన్ ఇంటర్నేషనల్ టైక్వాండో ఛాంపియన్సిప్‌లో గోల్డ్‌మెడల్



**నందికొట్కూరు, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** ఏసియన్ ఇంటర్నేషనల్ టైక్వాండో చాంపియన్సిప్ పోటీలో పట్టణంలోని నారాయణ స్కూల్ విద్యార్థి బి.హర్షవర్దన్ నాయుడు గోల్డ్‌మెడల్ సాధించాడని మాస్టర్. రాంబాబు తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు హైదరాబాద్‌లో గచ్చిబౌలి స్టేడియంలో ఫస్ట్ ఏషియన్ ఇంటర్నేషనల్ టైక్వాండో చాంపియన్సిప్‌లో భారతదేశం, నేపాల్, బంగ్లాదేశ్ తదితర దేశాలతో పోటీపడి అందులో అండర్ 14లో 80కేజీల విభాగంలో అత్యంత ప్రతిభ కనపరిచి బి.హార్షవర్దన్‌నాయుడు గోల్డ్‌మెడల్ సాధించాడని ఆయన తెలిపారు. గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన అభినంధన సభకు ముఖ్య అతిథిగా నారాయణ స్కూల్ జోనల్ ఇంచార్జ్ శివ పాల్గొని విద్యార్థి తల్లిదండ్రులు వెంకటేశ్వరనాయుడు, చంద్రావతి సమక్షంలో దుశ్శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆశ, ఏవో రాయపురెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సిడిపిఓపై ఆర్‌డిఓకు ఫిర్యాదు

**ఆలూరు రూరల్, సెప్టెంబరు 18, ప్రభాతవవార్త :**



ఆలూరు మండలం ఆలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టుపరిధిలోని కురువళ్లి గ్రామ అంగన్‌వాడీ కార్యకర్త బి.భువనాక్షి ఐసిడిఎస్ సిడిపిఓ నరసమ్మ వేధిస్తున్నదని గురువారం పత్తికొండ ఆర్‌డిఓకు వినతిపత్రం సమర్పించించి. ఈనెల 9న సిడిపిఓ తమ కేంద్రాన్ని సందర్శించేందుకు రాగా తన సమీప బంధువు చనిపోవడం వల్ల డీలరు వద్ద స్టాకు తీసుకోలేదని తెలపగా రూ.4వేలు లంచం అడుగగా అంతమొత్తం నగదు తన వద్ద లేదని ఇవ్వడానికి నెట్ వర్క్ పనిచేయలేదని తెలియజేసింది. డీలరుకు ఫోన్ చేసి స్టాకు తీసుకోలేదన్న సమాచారం తెలుసుకుని అమ్ముకుంటున్నారని ఆరోపిస్తూ కేంద్రం నుంచి తిట్టుకుంటూ వెళ్లిపోయిందని భువనాక్షి వినతిపత్రంలో పేర్కొంది. ఈ పరిస్థితిలో ఒత్తిడితో బిపి రావడంతో పడిపోగా తనను ఆసుపత్రికి తరలించగా అక్కడే ఉన్న సిడిపిఓ స్పందించకుండ కారులో వెళ్లిపోయిందని తెలిపింది. ఈ విషయంపై న్యాయం చేయలని భువనాక్షి ఆర్‌డిఓని కోరింది.

## శక్తియాప్‌తో రక్షణ



**మహానంది, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** మహిళలకు, బాల బాలికలకు శక్తియాప్ రక్షణగా నిలుస్తుందని శక్తిటీమ్ పోలీసులు ప్రసాద్, వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మహానంది మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ పాఠశాల నందు శక్తియాప్ గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాలపై సైబర్ నేరాలపై వివరించారు.

## పెద్దవెంతుర్లలో పేకాటరాయుళ్లు అరెస్టు

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెద్దవెంతుర్ల గ్రామంలో బహిరంగ ప్రదేశంలో 6 మంది పేకాట అడుతుండగా వారిని అరెస్టుచేసి వారి వద్ద నుండి రూ.2500లు స్వాధీనం చేసుకొని వారిపై పేకాట కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీసులు తెలిపారు.

## గిట్టు బాటు ధర కల్పించేంతవరకు పోరాటం

**: ఎ పి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం**



**కర్నూలు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో అధిక వర్షాల వల్ల మరియు పంటలు పండిన కూడా సరైన ధర లేనందువలన ఉల్లి, పత్తి, టమోటా, పంటలను పరిశీలించడానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పరిశీల బృందం ఈనెల 20వ తేదీన కర్నూలు జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం ఒక ప్రకటనలు తెలియజేశారు. కర్నూలు జిల్లాలో ఈ సంవత్సరం ఉల్లి పత్తి టమోటా మిర్చి అయితే అకాల వర్షాలకు పంటలు దెబ్బ తిన్నాయి. పత్తి ఎర్ర పురుగు వల్ల నేల రాలిపోతుంది పత్తి పంట కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదు అంతేకాకుండా ఉల్లిపంట మరియు టమోటా పంట బాగా పండిన మార్కెట్లో సరైన ధరలు లేవు ఉల్లిపాయలు 200 రూపాయలు నుండి 500 రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నారు. ఒక ఎకరాకు లక్ష రూపాయల నుండి లక్ష 50 వేల రూపాయలు దాకా ఈ ఉల్లిపాయకి పెట్టుబడి అవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఉల్లి క్వింటానికి 1200 ప్రకారం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గారు చెప్పుకుంటున్నారు. ఆ ధర ఉల్లికిఏమాత్రం సరిపోదు కనీసం ఉల్లికి క్వింటంకు 3000 రూపాయల ప్రకారం రైతుల నుండే ప్రభుత్వం మార్కెట్ ద్వారా నేరుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వ స్పందించి ఉల్లిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. అంతేకాక టమోటా పంట విస్తారంగా పండింది కిలో 2,3 రూపాయలు ప్రకారం మార్కెట్లో ధర ఉన్నది కనీసం ఒక కిలో టమోటా కు20 రూపాయల ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నాము. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాకముందు రైతుల పక్షాన రైతులకు అండగా సపోర్టుగా ఉంటామని గట్టిగా చెప్పి రైతుల ఓటుతో గెలిచిన తర్వాత రైతులను పట్టించుకోవడం లేదు. క్షేత్రస్థాయిపై ఏ పంటకు ఎంత పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీన చేస్తా క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన తిరిగి పంటలను పరిశీలించి పెట్టుబడి ఏ పంటకు ఎంత పెట్టబడవుతుందో లెక్కలు వేయడానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా నాయకులు బయలుదేరుతున్నాము. కావున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## విఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దర్నా



**రుద్రవరం, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** విఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రుద్రవరం తహాశీల్దారు కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విఆర్ఏల సంఘం అధ్యక్షులు దేవదానం, ఉపాధ్యక్షులు హుసేన్‌బాష,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి సుధాకర్‌లు మాట్లాడుతూ ఎంతోకాలంగా పరిష్కరించకుండ పెండింగ్‌లో ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, సుమారు 16నెలలు గడిచినా విఆర్ఏలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. తక్షణమే పేస్కేలు అమలుచేయాలని, నామినీలకు విఆర్ఏలకు రెగ్యులర్ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా విఆర్ఏల జీతాలను రూ.21,000కు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల19న తహాశీల్దారు కార్యాలయం, 20న ఆర్‌డిఓ కార్యాలయం, 22న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వమిస్తామన్నారు. విఆర్ఏలు పెద్దఎత్తున పాల్గొని ధర్నాలను విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. అనంతరం విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహాశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

## శక్తి యాప్ సేవలు సద్వినియోగం చేసుకోండి

**: కర్నూలు సబ్ డివిజన్ శక్తి టీం**



**కర్నూల్ హాస్పిటల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** శక్తి యాప్ సేవలను సద్వినియోగం చేసుకొని మహిళలు, విద్యార్థినులు ఆపత్కాలంలో రక్షణ పొందవచ్చని శక్తి టీం కర్నూలు సబ్ డివిజన్ సభ్యులు డేగ శ్రీనివాస్ యాదవ్, వై మద్దిలేటి లు అన్నారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారి ఆదేశాల మేరకు సీఐ విజయలక్ష్మి గారి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో, కళాశాలలో విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా గురువారం నగర పరిధిలోని విజేత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ షరీన్ నగర్ నందు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న ఆడపిల్లలు వందమం మంది విద్యార్థినీ విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తి యాప్ ఆపత్కాలంలో మహిళలకు, విద్యార్థినులకు రక్షణగా నిలుస్తుందని తెలిపారు. అత్యవసర సమయాల్లో వాట్సాప్ నంబర్ 7993485111 కు కాల్ చేసినా, మెసేజ్ చేసిన పోలీసులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపడుతారని అన్నారు. శక్తి యాప్ ను ప్రతి ఒక్క మహిళ, విద్యార్థినిలు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. అత్యవసర సమయాల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా డయల్ 112, 181, చైల్డ్ మ్యారేజ్1098, సైబర్ క్రైమ్1930, ఎస్ ఓ ఎస్ ,బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. అంతేకాకుండా ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ గురించి, సోషల్ మీడియా ప్రభావము, చదువుకు ఉన్న ప్రాముఖ్యత, ఈవ్ టీజింగ్ మొదలైన వాటి గురించి క్షుణ్ణంగా విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు డి శ్రీనివాస్ యాదవ్ తో పాటు వై మద్దిలేటి, హెచ్ఎం బి, శేఖర్ రెడ్డి టీచర్స్ , సిబ్బంది పాల్గొన్నారు.

## వేళకు సక్రమంగా బస్సు నడిపించండి

**: నిరసన చేపట్టిన విద్యార్థులు గ్రామ ప్రజలు**



**హోళగుంద, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** వేళకు సక్రమంగా బస్సు నడిపించలని గ్రామ ప్రజలు విద్యార్థులు హోళగుంద స్థానిక బస్టాండ్ నందు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా విద్యార్థుల్లో గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురైన ఆలూరు మీదకు వచ్చే బస్సు రద్దు కావడంతో ఆదోని టెన్సింగల్ బస్సులు ఆలూరు మీదుగా తిప్పడం వల్ల ప్రజలకు, విద్యార్థులకు,ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని వారు తెలిపారు రోజు టెన్ సింగల్ బస్సు హెబ్బటం మీద రాకపోకలు చేస్తూ హోళగుంద చేరుకొని 7.45 గంటలకు ఆదోనికి బయలుదేరి అయితే టెన్ ఫింగర్ బస్ ఆలూరు మీదగా నడపడం వల్ల రోజు హోళగుంద నుండి 9 30 గంటలకు ఆదోని కి బయలుదేరుతుంది దీనివల్ల కళాశాలకు రోజు ఉదయం 9 గంటలకు హాజరయ్యే వారు ఇప్పుడు 11.30 గంటలకు కళాశాలలకు చేరుకుంటామని దీని వల్ల విద్యా వ్యవస్థ దెబ్బతింటుందని సోషల్ వర్కర్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ మరియు విద్యార్థులు సైపుల్లా, హర్ష, మనోజ్ మహమ, ఉదయ్, గంగాధరలు ఆరోపించారు. ఆదోని డిపో మేనేజర్ ప్రజలను పట్టించుకోవడంలేదని ప్రజలకు అసభ్యకరంగా మాట్లాడుతున్నాడని భయపడిస్తు న్నాడని వాపోయారు. బస్సు వేళకు సక్రమంగా నడపాలని గ్రామస్తులు విద్యార్థులు ఉద్యోగస్తులు కోరారు.

## కడిమెట్లలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట



**ఎమ్మిగనూరు రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కడిమెట్ల గ్రామంలో 392 సర్వే నంబర్ లో రుద్ర భూమి స్మశాన భూమిలో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్న తిరుమల్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని భోయ నరసన్న. భోయ బజారి లు కోరారు. గురువారం ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో భోయ నరసన్న,భోయ బజారి మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవం, దశరథ గాథ వినిపించిన మహాకవి,మహా రుషీ వాల్మీకి మహర్షి విగ్రహన్ని ప్రతిష్ఠించడం జరిగింది. తిరుమలరెడ్డి అనే వ్యక్తికి పట్టా ఇవ్వలేదని నిర్ధారించుకున్న తర్వాత ప్రభుత్వ భూమిలో వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు విషయంపై మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు.తిరుమలరెడ్డి 516 సర్వే నంబర్ గ్రామ కంఠ భూమిని పట్టా తీసుకొని 392 సర్వేలో రుద్ర భూమి స్మశాన భూమి ఆక్రమణగా ఇళ్లు నిర్మించుకొన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జాకు గురి చేసిన తిరుమల రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మారెప్ప, దాకప్ప, బజారి,తదితరులు పాల్గొన్నారు.

## రాంకోలో స్వచ్ఛత్సోవ ప్రచార కార్యక్రమం

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల సమీపంలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వారి ఇండియన్ బ్యూరో అఫ్ మైన్స్ వారి అదేశాల మేరకు స్వచ్ఛత ఈసేవాప్రచార కార్యక్రమంలో భాగంగా ఈనెల 17 నుండి 02-10-2025 వరకు రాంకో సిమెంట్ వారు శుభ్రతను ప్రోత్సహించేందుకు ఉద్యోగులకు మరియు వర్కుమెన్‌లకు సామాజికి బాధ్యతను పెంచే ఉద్దేశంతో ఈకార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి ఆర్ మీనాక్షీ సుందరం, ప్లాంట్ హెడ్ సీనియర్ వైస్ ప్రసిడెంట్ శ్రీరామరాజు, ప్రసిడెంట్ అడ్మినిస్ట్రేషన్ అజ్మల్, జనరల్ మేనేజర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రసిడెంట్ రామరాజు మాట్లాడుతూ పరిశుభ్రత అనేది కేవలం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా సుస్థిర అభివృద్ధికి మార్గదర్శకం అవుతుందని పరిశ్రమ పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం వల్ల ఉద్యోగుల ఆరోగ్యం మేరుకుపడడంతో పాటు పని ప్రావీణత్యలో నాణ్యత పెరుగుతుందని ఆయన ఈసందర్భంగా తెలిపారు.

## టమోటా, ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర ఎక్కడ..?



**తుగ్గలి, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గంలో టమోటా, ఉల్లి పంటలకు ఎంత గిటుబాటు ధర కల్పించారో తెలిపాలని మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ జిట్టా లక్ష్మిదేవి, వైసిపి జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్టా నగేష్ అన్నారు. గురువారం జి.ఎర్రగుడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ రైతుల పక్షాన నిలబడితే టిడిపి నాయకులు జీర్ణించుకోలేక ఆమెపై ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. టమోటా పంటకు గిట్టుబాటు ధర లేక పత్తికొండ మార్కెట్‌యార్డులో నేలపై చల్లార న్నారు. గతంలో టిడిపి హాయాంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు జగన్‌మోహన్‌రెడ్డి నష్టపరిహారం ఇచ్చారని, ప్రస్తుతంం గిట్టుబాటు ధర లేక ఎంతో మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం జరుగుతుందన్నారు. చంద్రబాబు హాంద్రీనీవా కోసం మూడుసార్లు భూమి పూజ చేసి ఒక మీటరు కాలువ కూడా తవ్వలేదన్నారు. వై.యస్సార్ సి.ఎం.అయ్యాక పనులు ప్రారంభమయ్యాయని వారు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల కోసం ఏమి చేశారో టిడిపి నాయకులు తెలుపాలన్నారు. 20 శాతం మంది రైతులకు చుక్కల భూములు అంటూ ప్రభుత్వ భూములు అంటూ 20శాతం మంది రైతులకు అన్నదాత సుఖీభవ నిధులను ఇవ్వలేదని, టిడిపి నాయకులు ఆరోపణలు చేయడం మానుకొని రైతులు పడించిన పంటలకు గిట్టు ధర కల్పించాలని వారు తెలిపారు.

## మన గ్రామాన్ని మనం పరిశుబ్రంగా ఉంచుదాము



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** మన ఇళ్లను ఎలా పరిశుబ్రంగా ఉంచుకుంటామో అలాగే మన గ్రామాన్ని కూడా పరిశుబ్రంగా ఉంచుకోవడము అందరి బాద్యతని ఈఓ ప్రకాశ్‌నాయుడు సూచించారు. కోవెలకుంట్ల మేజరు పంచాయితో నిత్యము వీదుల వెంట ట్రాక్టర్లు ఇతర వాహణాలు సహాయంతో చెత్తను తీసుకుని వెళ్లతున్నామని అయితే కొన్ని వీదులో కొందరుఆ దే పనిగా చెత్తను వీదుల్లో వేస్తున్నారని ఇది మంచి పద్దతి కాదన్నారు. కావున మన ఇంటి మాదిరిగనే మన వీదులను శుబ్రంగా ఉంచుకుందామని అయన పిలుపు నిచ్చారు.

## 95 టన్నుల యూరియా సిద్ధం



**మహానంది, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** రైతులకు 95 టన్నుల యూరియాను అందించేందుకు సిద్దంగా ఉంచినట్లు మహానంది మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని బొల్లవరం, తమడపల్లి, బుక్కాపురం, తిమ్మాపురం గ్రామాల రైతులకు యూరియాను అందించేందుకు సిద్దంగా ఉంచామన్నారు. రైతులకు ముందురోజు టోకెన్ ఇచ్చి మరుసటిరోజు యూరియాను అందించడం జరుగుతుందన్నారు.

## నగరపాలకలో "స్తన్యపాన గది" ఏర్పాటుకు చర్యలు

**కర్నూల్ కార్పొరేషన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**



కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చే మహిళలు తమ శిశువులకు పాలు పట్టించుకునే సౌకర్యం లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం నగరపాలక సంస్థ దృష్టికి రావడంతో, ప్రత్యేకంగా స్తన్యపాన గది ఏర్పాటుకు కమిషనర్ పి.విశ్వనాథ్ చర్యలు చేపట్టారు.గురువారం ఆయన స్వయంగా గదిని పరిశీలించి, అవసరమైన పనులను తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తల్లి పాలే శిశువుకు ప్రథమ ఔషధమని, శిశువు ఆరోగ్యానికి, మానసిక వికాసానికి తల్లి పాలకన్నా మించినది లేదన్నారు. అయితే, వివిధ పనుల కోసం నగరపాలక కార్యాలయానికి వచ్చే తల్లులు తమ శిశువులకు పాలు పట్టించుకునే సౌకర్యవంతమైన గది లేకపోవడంతో, వారు పబ్లిక్ ప్రదేశాల్లో ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని తన దృష్టికి వచ్చిందని, వెంటనే ప్రత్యేక గది ఏర్పాటుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. గదిలో తల్లులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించనున్నామని, కటన్లు, స్ప్రింగ్ డోర్లు, సౌకర్యవంతమైన ఫర్నిచర్, ఫ్యాన్, సరిపడా వెలుతురు (లైటింగ్) వంటి సౌకర్యాలతో పాటు, తల్లులు ఇబ్బందిపడకుండా పూర్తిగా సురక్షితమైన వాతావరణం కల్పిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, డి.ఇ.ఈ. గిరిరాజ్, ఏ.ఈ. ఖాసిం వలి పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో ప్రతిభ చాటిన సిల్వర్ జూబ్లి కళాశాల

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**



క్లస్టర్ యూనివర్శిటి సిల్వర్‌జూబ్లి ప్రభుత్వ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులను ఉద్దేశిస్తు దీక్షారంభం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈకార్యక్రమానికి కళాశాల అద్యక్షులు క్లస్టర్ యూనివర్శిటి ఇంచార్జీ రిజిస్టార్ డా.జి శ్రీనివాస అధ్యక్షత వహించి కళాశాల యొక్క ఘనత గురించి చాటిచెప్పారు. జాతీయస్థాయిలో ఎన్ఐఆర్‌ఎఫ్ ర్యాంకుల కోసం మొత్తం 5 వేల కళాశాలలు పాల్గొనగా అందులో మన సిల్వర్‌జూబ్లి కళాశాల 200 నుంచి 300 మధ్య ర్యాంకులో రావడం ఎంతో హార్షదాయకమన్నారు. ఈవిధంగా కావడం ఇది నాల్గోవసారిని తెలిపారు. మన కళాశాల ఎన్‌సిసి క్యాడెట్ జాతీయస్థాయిలో ప్రతిభను చాటారు. ఈనెల 2 నుండి 17వ తేది వరకు ఢిల్లీలో జరిగిన తల సైనిక్ క్యాంపుల్లో కళాశాల విద్యార్థి కార్తీక్ (బిఏ ద్వితీయ సంవత్సరం) విద్యార్థినిలు స్వర్ణపతకాలు సాధించి కళాశాల ఘనతను జాతీయస్థాయిలో చాటారు. ముఖ్యఅతిథిగా క్లస్టర్ యూనివర్శిటి వైస్ చాన్సులర్ ఆచార్య వెంకట బసవరావు విచ్చేసి సిల్వర్ జూబ్లి కళాశాలలో చదవడం విద్యార్థుల యొక్క అదృష్టం కాబట్టి అందరు కష్టపడి చదివి కళాశాలకు మంచిపేరు తీసుకురండన్నారు. ఈకార్యక్రమంలో పురుషుల ప్రభుత్వ కళాశాల అద్యక్షులు డా.ఎం ఇందిరాశాంతి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటపాడు గ్రామంలో స్వచ్ఛ భారత్

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గురువారం టిడిపి గ్రామ కమిటీ సూచన మేరకు గ్రామంలో ఉన్న స్వచ్ఛ భారత్ కార్మికులిద్దరిని గ్రామంలోని వీధుల వెంట తిరిగి మురుగుకాల్వను శుభ్రం చేస్తు రోడ్ల వెంట వేసిన చెత్తా చేదారాన్ని తొలగించారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రెటరీ అమరావతి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.

## విఆర్‌ఏలకు పదోన్నతులు కల్పించాలి

**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**



అర్హులైన విఆర్‌ఏలకు పదోన్నతులు కల్పించాలని ఏపీ గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం మండల అధ్యక్షులు పరమేశ్వరుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో విఆర్ఏలో ధర్నాలు నిర్వహించి డిప్యూటి తహశీల్దార్ పఠాన్‌బాబుకు వినతి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలన్నారు. అర్హులైన విఆర్‌ఏలకు విఆర్వో, అటెండర్, వాచ్‌మెన్, డ్రైవర్లుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. నామినీ విఆర్ఏలను క్రమబద్ధికరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మౌలాలి, చంద్రశేఖర్ నాయక్, వివిధ గ్రామాల విర్ఏలు పాల్గొన్నారు.

## జలమయం అయిన రోడ్లు -తాత్కాలిక పరిష్కారం చూపిన అధికారులు

**ఆళ్లగడ్డ. సెప్టెంబర్ 18, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ పరిధిలోని పడకండ్ల గ్రామ శివారులో గురువారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి అహోబిలం వెళ్లె రోడ్డు ఓబులంపల్లె వెళ్లె క్రాస్‌రోడ్డు వద్ద మోరి జలమయంగా మారింది. కాల్వలు నిండిపోయి నీరు రోడెక్కి ప్రవహించింది. దీంతో రెండువైపుల రాకపోకలు పూర్తిగా స్థంబించాయి. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ తహాశీల్దార్ జ్యోతిరత్నకుమారి, మున్సిపల్‌కమిషనర్ కిశోర్, డిఎస్పీ ప్రమోద్, పట్టణ సిఐ యుగంధర్, ఆర్ అండ్ బి ఏఈ దస్తగిరి తదితర అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించారు. వెంటనే జేసిబి సహాయంతో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టిదిబ్బలను పొలాల్లోని రాతి గోడలను అడ్డు తొలగించి యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక నీటిని క్లియర్‌చేయించారు. ఆర్‌అండ్‌బి సిబ్బంది మోరికి ఇరువైపులా కర్రలు పాతి రెడ్‌రిబ్బన్లు కట్టి ప్రమాదసూచికగా నిలిపారు. దీంతో రాకపోకలకు మార్గం సుగమం అయింది. ఓబులంపల్లె రస్తాలో ఒకవ్యక్తిగా నీటికి అడ్డుగా నిర్మించిన ప్రహారీగోడను అధికారులు కూల్చివేశారు అయితే తెలుగుగంగ కాల్వ సరిగా లేకపోవడంతో తెలుగుగంగ నీరు అంతా వంకలోకిచేరడంతో ఈసమస్యకు శాశ్వతపరిష్కారం దొరకడం లేదు.అలాగే పడకండ్ల వంక ప్రాంతంలో డ్రైనేజి సమస్య కూడ ఉందని వంకకు శాశ్వతపరిష్కారంచూపాలని గ్రామస్థులు అధికారులను కోరారు.ఈకార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ సిబ్బంది, శానిటరీ ఇంచార్జీ బాలస్వామి, వీఆర్వో కిశోర్, పోలీస్ సిబ్బంది, ఆర్‌అండ్‌బి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో.. కురిసిన భారీవర్షం





**- కూలిన మట్టిమిద్దె**

**ఉయ్యాలవాడ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్తః**

ఉయ్యాలవాడ మండల పరిధిలో ఉన్న హరివరం, పాంపల్లె, ఇంజేడు, రూపనగుడి, మాయలూరు తదితర గ్రామాల్లో గతం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అయినట్లు తహాశీల్దార్ ప్రసాద్‌బాబు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకోకుండా తెల్లవారుజామున కురిసిన వర్షానికి ప్రజల ఇళ్ళలోకి నీరు రావడం, కొన్నిచోట్ల రోడ్లపై నీరు ప్రవహించడం వల్ల చాల చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతులు ఎంతో ఖర్చుచేసి మిరప, పత్తి, వరి, మొక్కజొన్న తదితర పంటలు సాగుచేయడం జరిగింది. అకాల వర్షాలు కురియడం వల్ల పంటలు ఎక్కువశాతం దెబ్బతిన్నాయి. ఆర్ పాంపల్లె గ్రామంలో విలేఖరికి సంబంధించిన మట్టిమిద్దె కూలి తన ఇంట్లో ఉన్న టివి, దుస్తులు, పంట కొరకు అప్పుగా తెచ్చుకున్న డబ్బులు మట్టిలో కలిసిపోయి అస్తినష్టం జరిగినట్లు తహాశీల్దార్ ప్రసాద్ బాబు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉయ్యాలవాడ మండల ఎస్ఐ రామిరెడ్డి, ఈవోపీఆర్డి నాగలక్ష్మి, వీఆర్వో లక్ష్మినారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో.. ఉల్లి కొనుగోలు ప్రారంభం

**: ఇంచార్జ్ కలెక్టర్ నవ్య.. సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్**



**ఎమ్మిగనూరు రూరల్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త;**

పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు ఉల్లి కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నవ్య, సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూల్ మార్కెట్ యార్డుకు రెండు రోజులు సెలవు ఇవ్వడం వలన రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ నందు ఉల్లి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాబట్టి రైతు సోదరులు గురు,శుక్రవారం రెండు రోజులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, మార్కెట్ ఆర్ జె డి రామాంజనేయులు, తహసిల్దార్ శేషా ఫణి , తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ప్రివిలేజ్ కమిటీ చైర్మన్‌గా.. బాధ్యతలు



**ఆదోని సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :**

అసెంబ్లీలోనీ శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు ఆధ్వర్యంలో ప్రివిలేజ్ కమిటీ కొత్తగా ఏర్పాటైంది..ఐదుగురు సభ్యులతో కూడిన ఈ కమిటీకి ఎమ్మెల్సీ బీ.టి.నాయుడు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.. వారితోపాటు కమిటీ సభ్యులు జయేంద్ర భరత్ ,పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,పందుల రవీంద్ర బాబు ,రఘురాం తలసీల ,రాజగోళ్ల రమేష్ యాదవ్ గార్లు పాల్గొన్నారు..ఈ సందర్భంగా బీటీ.నాయుడు మాట్లాడుతూ సభ్యుల హక్కులను కాపాడే దిశగా ఈ కమిటీ పనిచేస్తుందనీ,కొత్తగా బాధ్యతలు చేపట్టిన మేము సభా మరియు సభ్యుల గౌరవం నిలబెట్టేలా కృషి చేస్తామని తెలిపారు..

## ముంపు బాధితులు అధైర్యపడవద్దు అండగా ఉంటా

**- నంద్యాల ఎంపి బైరెడ్డిశబరి**

**నంద్యాల, సెప్టెంబరు 18, ప్రభాతవార్త ప్రతినిధి**

శబరమ్మా మా ఊరును వరదనీరు చుట్టుముట్టిందని ఉయ్యాలవాడ మండలం హరివరం గ్రామస్తులు వీడియో కాల్ చేయగా నంద్యాల ఎంపి బైరెడ్డిశబరి స్పందించారు. గురువారం తెల్లవారుఝామున భారీ వర్షం కురియడంతో ఇళ్లలోనికి నీరు చేరిన దృశ్యాలను వీడియోకాల్ ద్వారా ఎంపికి గ్రామస్తులు ప్రత్యక్షంగా చూపించడంతో ఆమె అన్నిశాఖల అధికారులను అప్రమత్తం చేసి గ్రామానికి పంపింది. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని హరివరం గ్రామంలో గురువారం తెల్లవారుఝామున కుండపోత వర్షం కురిసింది.దీంతో భారీగా వర్షపునీరు ఇళ్లలోకి చేరడంతో నిరుపేదలకు చెందిన ధాన్యం, తినుబండారాలు, బట్టలు వస్తువులు తడిచిపోయాయి. గ్రామానికి చెందిన బాధితులు పెద్దచంద్రుడు, చెన్నయ్యలు ఈ అంశాన్ని ఎంపి దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎంపి భయపడవద్దని భరోసా ఇచ్చి అధికారులను గ్రామానికి పంపతున్నట్లు తెలియజేసి వరద బాధితులకు అండగా నిలిచారు. ఎంపి స్పందించడంపట్ల గ్రామస్తులు అభినందస్తున్నారు.

## ఛలో నంద్యాల మెడికల్ కళాశాలకు అనుమతులు లేవు

**-డిఎస్పీ కె ప్రమోద్**



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్తః**

ఈనెల 19న ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రవేటీకరణను నిరసిస్తు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగాలతో కలిసి ఛలో మెడికల్ కళాశాల పేరుతో నంద్యాల జిల్లాలోని మెడికల్ కళాశాల దగ్గరకు శాంతియుతంగా వెళ్లి అక్కడి వాస్తవ పరిస్థితులను మీడియా ద్వారా ప్రజలకు వివరించే కార్య క్రమానికి నంద్యాల జిల్లా పోలీస్ వారు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఆళ్లగడ్డ డిఎస్పీ కె ప్రమోద్ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఫస్ట్ఇయర్, సెకండియర్ పరీక్షలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతాయని ఈ పరీక్షలు 30వ తేది వరకు కొనసాగు తాయన్నారు. వైసీపీ నాయకులు నంద్యాల మెడికల్ కళాశాలలో చేపట్టదలిచిన ఆందోళన కార్యక్రమం పరీక్షల నిర్వహణకు అంతరాయం కలిగించే అవకాశం ఉన్నందువల్ల 19న నంద్యాల మెడికల్ కళాశాల వద్ద ఏ విధమైన సమావేశాలకు అనుమతులు లేవన్నారు. పోలీస్ చట్టం 30 సెక్షన్ అమలులో ఉన్నందున ఏవైన గుంపులు, ర్యాలీలు ప్రదర్శనలకు అనుమతి లేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకోబడ తాయని ఆయన తెలిపారు.

## వసతులు కల్పించని పాఠశాలలను.. సీజ్ చేస్తాం

- **జీనియస్ గ్లోబల్ పాఠశాలకు నోటీసులు జారీ**
- **విద్యార్థిని కొట్టిన వారిపై క్రిమినల్ కేసులు**
- **ఎంఈఓకు నోటీసులు జారీ**
- **విద్యార్థిని పరామర్శించిన డీఈఓ**

**మంత్రాలయం, సెప్టెంబరు18, ప్రభాతవార్త;**




విద్యార్థులకు ప్రయివేట్ పాఠశాలలో వసతులు కల్పించకపోతే పాఠశాలలను సీజ్ చేస్తామని డీఈఓ శ్యామూల్‌పాల్ పేర్కొన్నారు. గురువారం ఆయన మంత్రాలయం మండలకేంద్రంలోని జీనియస్ గ్లోబల్ స్కూల్‌ను తనిఖీ చేసి విచారణ చేపట్టారు. మంత్రలయం ఓల్డ్ టౌన్‌కు చెందిన మహాబ్‌బాషా రియానా దంపతుల కుమారుడు అయాన్ గ్లోబల్ స్కూల్‌లో ఎల్‌కేజీ చదువుతున్నాడు. డ్రైవర్ పిల్లవాడిని చెంపపై కొట్టడంతో కందిపోయింది. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న మండల అధికారులు విచారణ చేపట్టారు. ఇదే విషయంపై జిల్లా విద్యాధికారి శ్యామూల్ మంత్రాలయంకు చేరుకున్నారు. జీనియస్ గ్లోబల్ స్కూల్‌ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, ఉపాధ్యాయుల విద్యార్హతలు, బిల్డింగ్ స్థలం అనుమతులు, డ్రైవర్ల లైసెన్సులను పరిశీలించారు. విద్యార్థులతో సౌకర్యాలపై గురించి అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులు రేకుల షెడ్లతో ఉండడంతో ఎంఈఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనాలు లేకుండా రేకులషెడ్లతో ఉన్న వాటికి గోడలు చీలిపోయి ఉన్నాయని, జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి మీరే బాధ్యులని అన్నారు. విద్యార్థిని పరామర్శించారు. ఆర్థిక సాయం చేశారు. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, యూఎస్ఎఫ్ఐ ఎస్సీ, ఎస్టీ బీసీ ఆర్ఏఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు తామస్, రాజేష్, శేఖర్‌నాయుడు, ఉదయ్ రాజు తదితరులు పాఠశాల వద్దకు చేరుని డీఈఓను కలిసి విద్యార్థిని కొట్టిని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. వసతులు సక్రమంగా లేని ప్రయివేట్ పాఠశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. మండల విద్యాధికారి పై చర్యలు తీసుకోవలని కోరారు. అనంతరం వినతి పత్రం సమర్పించారు. డీఈఓ విలేకరులతో మాట్లాడుతూ జీనియస్ గ్లోబల్ పాఠశాలలో వసతులు సక్రమంగా లేవన్నారు. రేకల షెడ్లతో తరగతి గదులు ఉన్నాయన్నారు. జరిగిన ఘటనపై పాఠశాల యాజమాన్యంపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నోటీసులు కూడా జారీ చేస్తామని తెలిపారు. విద్యార్థిని కొట్టిన డ్రైవర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయించాలని ఎంఈఓని ఆదేశించారు. పిల్లవాడిని కొట్టడం చట్టవరంగా నేరమన్నారు. విద్యార్థి ఆ హార్ట్ ఆపరేషన్ కూడా జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సక్రమంగా లేని పాఠశాలలను సీజ్ చేస్తామన్నారు. జిల్లాలోప్రపతి పారశాలను తనకీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశలు ఉన్నాయని తెలిపారు. ఎంఈఓకు కూడా నోటీసులు జారీ చేస్తామన్నారు. పాఠశాలలను విద్యాధికారులు తనికీలు చేసి లోపాలు ఉంటే తమకు తెలియజేయాలని తెలిపారు. ఏవైనా లోపాలు ఉంటే చర్యలు తీసుకుంటామని విద్యాధికారులకు సూచించారు.

## హైవేలలో లారీలను రాబరీ చేస్తున్న.. షికారీ గ్యాంగ్ పట్టివేత

**- ఆలూరు పోలీసులను అభనందించిన డిఎస్‌పి వెంకటరామయ్య**

**ఆలూరు రూరల్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :**



కర్నూలు ఎస్‌పి, పత్తికొండ డిఎస్‌పి వెంకటరామయ్య ఆదేశాలమేరకు ఆలూరు సిఐ రవిశంకరరెడ్డి పర్యవేక్షణలో ఆలూరు ఎస్ఐ మహబుబ్‌బాష, పోలీసు బృందం ఆలూరులో సెప్టెంబరు 5న అతిథి హోటల్ వద్ద జాతీయరహదారి ప్రక్కన ఆగి ఉన్న లారీ డ్రైవర్ మొబైల్‌ఫోన్, డబ్బులు లాక్కోవడానికి ప్రయత్నించి ప్రతిఘటిస్తే చాకుతో దాడి చేసిపారిపోయారని డిఎస్‌పి వెంకటరామయ్య తెలిపారు. ఈమేరకు ఆయన గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇందుకు సంబంధించి ఆలూరు పోలీస్‌స్టేషన్లో రాబరీ కేసు నమోదైందన్నారు. సాంకేతికతను ఉపయోగించి ఈదాడికి పాల్పడిన షికారి గ్యాంగ్‌నకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండుకు పంపామన్నారు. అరెస్టు చేసిన వారిలో కర్నాటక రాష్ట్రంలోని గడగ్ జిల్లా ముందగిరి తాలుకా చిక్కవాడత్తి గ్రామానికి చెందిన షికారిపరమేష్, కర్నాటక రాష్ట్రం బళ్లారి జిల్లా బాసరకోడు గ్రామానికి చెందిన మూర్తి ఉన్నారన్నారు. ఇరువురు జల్సాలకు అలవాటు పడి ఎపి, కర్నాటక రాష్ట్రాల్లో సెల్‌ఫోన్లు దొంగతనాలకు పాల్పడే వారన్నారు. ప్రత్యేకంగా రాత్రి పూట రోడ్ల ప్రక్కన లారీల్లో నిద్రపోతున్న లారీ డ్రైవర్లను లక్ష్యంగా పెట్టుకుని సెల్‌ఫోన్లు, డబ్బులు దొంగతనాలకు పాల్పడుతూ ప్రతిఘటిస్తే కత్తులు, రాడ్లతో దాడి చేస్తారన్నారు గతంలో అనేక కేసులు వీరిపై నమోదయ్యాయన్నారు. కర్నూలు నాలుగోపట్టణ పోలీస్‌స్టేషన్‌కు సంబంధించి హత్య కేసులో ప్రధాన ముద్దాయి, ఆదోని మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు సంబంధించి మూడు చోరీ కేసుల్లో ప్రధాన ముద్దాయిలుగా ఉన్నారన్నారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో కడప సెంట్రల్ జైలులో, ఆదోని జైలులో శిక్ష అనుభవించారన్నారు. ఈ కేసులో ప్రత్యేక బృందంగా ఏర్పడి నేరస్తులను పట్టుకున్న వారిలో ఆలూరు సిఐ రవిశంకర్‌రెడ్డి, ఎస్ఐ ఎస్. మహబుబాష, ఎఎస్ఐ చంద్రశేఖర్, హెడ్‌కానిస్టేబుల్ రంగయ్య, కానిస్టేబుల్ కేశవరెడ్డి, పరుశురాం, సుధాకర్, వీరాంజి, రమేష్, కానిస్టేబుల్ శివనాయక్, హోంగార్డు వీరాంజనేయులు ఉన్నారని డిఎస్‌పి తెలిపారు.ముద్దాయిలను పట్టుకునేందుకు ప్రత్యేక చొరవ చూపిన ఆలూరు పోలీసులను డిఎస్‌పి అభినందించారు.

## స్వచ్ఛభారత్-మోడీ జన్మదినోత్సవం..



**- నంద్యాలలో బిజెపి శుభ్రతా కార్యక్రమం**

**- ప్రజల జీవితాలను మార్చిన అభివృద్ధి పనులు**

**నంద్యాల, సెప్టెంబరు 18, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ పుట్టినరోజు సందర్భంగా బిజెపి సేవాపక్ష వారోత్సవంలో భాగంగా రెండోరోజు అయిన గురువారం ప్రథమనంది దేవస్థానంలో శుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు అభిరుచిమధు అధ్యక్షత వహించగా, మూడవ పట్టణ అధ్యక్షులు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, శుభ్రతా చైతన్యం లక్ష్యమని జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు అన్నారు. ప్రధానమంత్రి మోడీ అభివృద్ధి పనులు, గ్రామీణపట్టణ ప్రాంతాల్లో ప్రజలను మెరుగుపరిచాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ, శుభ్రతా చైతన్యం పెంపొందించడమే లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రజల సానుకూల స్పందన బిజెపి నాయకులు, కార్యకర్తలు, దేవస్థానం పరిసరాలను శుభ్రం చేసి వ్యర్థాలను తొలగించారన్నారు. చెట్లసంరక్షణతో పాటు పర్యావరణ అనుకూల చర్యలు చేపట్టారన్నారు.ప్రజలు కార్య క్రమానికి అనుకూలంగా స్పందించారన్నారు. శుభ్రతా కార్యక్రమాలు అక్టోబరు 2వరకు కొనసాగున్నాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అభిరుచి మధు,కశెట్టి చంద్రశేఖర్, నిమ్మకాయలసుధాకర్, లక్ష్మిరెడ్డి, ఉపేంద్రనాథరెడ్డి, రమేష్‌బాబు, నాగేశ్వం రెడ్డి, చల్లామధు, బాలు, ప్రభాకరరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మా స్థలాలలో దౌర్జన్యంగా కంచవేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి..!?

**: కరివేన గ్రామానికి చెందిన మహిళ రైతులు బర్నాల కృష్ణమ్మ, గీతమ్మలు ఫిర్యాదు**

**: రియల్‌ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం**

**: వేరు వేరు సర్వే నెంబరులు సబ్‌డివిజన్‌లను దృష్టిలో ఉంచుకొని భూ సమస్య పరిష్కరించండి**



**ఆత్మకూరు, సెప్టెంబర్18, ప్రభాతవార్త:**

మా స్థలాలో దౌర్జన్యంగా రాళ్లు తొలగించి మా సరిహద్దులను తీసేసి కంచవేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కరివేన గ్రామానికి చెందిన అగ్రహారం భూములకు సంబందించిన రైతులు మురళికృష్ణ, చక్రవర్తి, అదే గ్రామానికి చెందిన మహిళ రైతులు బర్నాల కృష్ణమ్మ, గీతమ్మలు గురువారం పట్టణంలోని ప్రభుత్వ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరివేన గ్రామంలో అగ్రహారం భూములు అధికంగా ఉండడంతో రెవెన్యూశాఖ అధికారులు గ్రామంలో సర్వే నెంబరులను సబ్ డివిజన్‌లుగా చేసి భూములను తరతరాలుగా అనుభవిస్తున్న మురళికృష్ణ శర్మ, చక్రవర్తిలతో పాటు గ్రామానికి చెందిన బర్నాల క్రిష్ణమ్మ, గీతమ్మలు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తిపై ఫిర్యాదు చేసిన్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామానికి చెందిన అగ్రహారం పేరుతో వేరు వేరు సర్వే నెంబరులు సృష్టించుకొని ఓ వ్యక్తి తనకు అనుకూలంగా మలుచుకొని దౌర్జన్యంగా మా స్థలాలో హద్దులను చేరిపి వేయడం ఎంత వరకు సబబు అని మీడియా ముందు ప్రశ్నించారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాం ఈ ఘర్షణలో ఎలాంటి సంబందం లేకపోయిన అతనిపైన తప్పుడు కేసులు నమోదు చేసే విదంగా ఆ వ్యక్తి ప్రవర్తించడం సరైంది కాదని గుర్తు చేశారు. ఇరువర్గాల మద్య సమన్వయం చేసి బాధితులకు న్యాయం చేసే విదంగా పోలీసు ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలన్నారు. వీరితో పాటు గ్రామానికి చెందిన మాదవరం వినోద్, మదు, కురుపాటి నారాయణ రాజులు మీడియా ముందు తమ బాదను వ్యక్తం చేశారు. దౌర్జన్యం చేస్తున్న ఆ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి మాకు న్యాయం చేయాలని మీడియా సమక్షంలో తెలియజేశారు.

## ఆటో-బోలేరో ఢీ ఒకరు మృతి

**అవుకు రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్తః**





నంద్యాల జిల్లా అవుకు మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో గురువారం ఉదయం గ్రామశివారు వద్ద అవుకు నుంచి తాడిపత్రి వెళ్తున్న బోలేరో వాహనం తాడిపత్రి నుంచి అవుకు వైపుగా వస్తున్న ఆటో ఢీకొని రాముడు (60) మృతిచెందడం జరిగింది. ఆటోలో 6 మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ఐదుగురు తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు వెల్లడించారు. గాయపడిన క్షతగాత్రులను స్థానికులు అవుకు ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## అంగన్‌వాడీలో అరాచకాలు

**- ప్రెజెంట్ ఫుల్... పిల్లలు నిల్**

**- ఉన్నతాధికారుల పర్యవేక్షణ శూన్యం**



**మద్దికెర, సెప్టెంబరు18, ప్రభాతవార్త;**

మండలంలోని అంగనన్‌ఆడీల అరాచకాలకు హద్దు లేకుండా పోయిందని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సాయినగర్, ఎస్సీ కాలనీ, కొండమ్మబావిలో ఉన్న అంగన్‌వాడీల పరిస్థితి మరీ ఘోరంగా ఉందని వారు తెలిపారు. గర్భిణులకు అందాల్సిన పోషకాహారం లభించడం లేదు. పిల్లలు రాకున్నా వచ్చినట్లుగా హాజరు వేయడం వంటివి చేస్తున్నారని, రెండో శనివారం అంగన్‌వాడీలు తెరవడంలేదని పిల్లల తల్లిదండ్రులు తెలిపారు. సీడీపీఓ నిర్లక్ష్యం వల్లనే ఈ దందా నడుస్తూ ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనాజిల్లా ఉన్నత స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పిల్లలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

## అవుకు రోడ్డు ప్రమాదం చాలా బాదను కలిగిస్తుంది

**నంద్యాల, సెప్టెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి**



బనగానపల్లె నియోజక వర్గంలోని అవుకు మండలంలోని చెర్లోపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదము చాలా బాదను కలిగిస్తున్నదని రాష్ట్ర రోడ్డు భవనాఇలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అమరావతిని ఒక ప్రకటలో తెలిపారు. గురువారము మద్యహ్నాము అమరావతి నుండి ప్రకటన విడుదల చేస్తు చెర్లోపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదన ఘటన చాలా బాదను కలిగిస్తుందన్నారు. రోడ్డు ప్రమాదములో ఒకరు మృతి చెందడం చాలా అవేదన కలిగించిందన్నారు. అటో బులేరో డీకొన్నఘటన తీవ్రంగా గాయపడి అవుకు ప్రభుత్వం అసుపత్రిలో చికిత్స పొందుతున్న 7 మందిలో ఒకరు మృతి చోదడమె దురదృష్టకరమన్నారు. యాక్సిడెంట్ లో చనిపోయిన బాదిత కుటుంబానికి తన ప్రగాడ సానుబూతిని తెలిపారు.తీవ్రంగా గాయపడి ప్రస్తుతము అవుకు ప్రభుత్వం అసుపత్రిలో చికిత్సపొందతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యము అందించాలని అదికారులకు అదేశాలు జారీ చేశారు.గాయపడిన వారిని అవసరమైతే నంద్యాల జిల్లాప్రభుత్వం అసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని అదికారులకు సూచించారు.

## లైన్‌మెన్ కుటుంబానికి అండగా ఉంటా - కాటసాని



**అవుకు రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్తః**

అవుకు మండలంలోని గుండ్లశింగవరం గ్రామంలో లైన్‌మెన్ నరసింహులు కుటుంబానికి అండగా ఉంటానని బనగానపల్లె మాజీ శాసన సభ్యుడు కాటసాని రామిరెడ్డి అన్నారు. గుండ్లశింగవరం గ్రామానికి చెందిన నరసింహులు అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గురువారం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలతో కలిసి మృతిచెందిన మృతదేహానికి నివాళ్లు అర్పించారు. మృతుడి కుటుంబానిని ఓదార్చి భరోసాగా ఉంటామని హామి ఇవ్వడం జరిగింది.

## రోడు ప్రమాద బాదితులను పరామర్శిస్తున్న ఫిరోజ్

**నంద్యాల, సెప్టెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల పట్టణంలోని బుదవారము రాత్రి ఇద్దరు యువకులు బైకుపై వెళ్లుతూ పెద్దకొట్టాల వద్ద రోడ్డు ప్రమాదము జరుగగా అక్కడిక్కడే ఒక మృతి చెందగా మరొకరికి తీవ్రగాయలు అయ్యాయి విషయం తెలిసిన వెంటన మంత్రి కుమారు ఫిరోజ్ రాత్రే అసుపత్రి వద్దకు వచ్చి వారిని ఓదార్చురు.ప్రమాదములో కె.మహవీర్(15) అక్కడిక్కడే మృతి చెందాడు,అలాగే ప్రమాదములో గాయపడి అసుపత్రిలో ఐసియులో ఉన్న మరొక యువకుడి అరోగ్యము గురించి ఫిరోజ్ వాకబు చేశారు.

